RNI Regd. No. TELTEL/2023/86207

# గరుడ వార్త

తెలుగు దినపత్రిక

www.garudavarthanews.com
www.garudavarthanews.in

మేడ్చల్ మల్కాజ్గిరి సంపుటి : 2 సంచిక : 128 శనివారం, జూన్ 22, 2024 పేజీలు : 4

## ఇద్దరు పిల్లలను కాపాడి ప్రాణాలొదిన తండ్రి

కరీంనగర్: జలాశయంలో పడిన ఇద్దరు పిల్లలను కాపాడి తండ్రి మృతి చెందిన సంఘటన కరీంనగర్ జిల్లా ఎల్ఎండి ప్రాంతంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం%ొ%. బంగారి విజయ్ కుమార్ అనే వ్యక్తి(47) కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో అసిస్టెంట్ పే అండ్ అకౌంటెంట్లో సూపరింటెండెంట్గా ఉద్యోగం చేస్తున్నారు. సోమవారం సెలవు కావడంతో నత భార్య ప్రశాంతి, పిల్లలు సాయినిత్య, విక్రాంత్, అత్తమ్మ పుష్పలతతో కలిసి కారులో హుస్నాబాద్లోని పొట్లపల్లి శివాలయానికి వెళ్లారు.

## కవితకు జ్యుడిషియల్ కస్టడీ పొడిగింపు



ఢిల్లీ: సిబిఐ ప్రత్యేక కోర్టులో ఎంఎల్సి కవితకు ఎదురుదెబ్బ తగిలింది. లిక్కర్ పాలసీ సిబిఐ కేసులో కవితకు జ్యుడిషియల్ కస్టడీ పొడిగించారు. నేటితో ఎంఎల్సి కవిత జ్యుడిషియల్ కస్టడీ ముగియడంతో ఆమెను వర్చువల్గా కోర్టు ముందు అధికారులు హాజరుపరిచారు. జులై 5వరకు కస్టడీ పొడిగిస్తూ సిబిఐ ప్రత్యేక కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో ఢిల్లీ మద్యం పాలసీ కేసులో కవిత జ్యుడీషియల్ రిమాండ్ను రౌస్ అవెన్యూ సిబిఐ ప్రత్యేక కోర్టు జూన్ 21వ తేదీ వరకు పొడిగించిన విషయం తెలిసిందే. జూన్ 3న ఈడీ అధికారులు వాదనలు పరిగణలోకి తీసుకున్న కోర్టు కవిత జ్యుడీషియల్ కస్టడీని జూలై 3వ తేదీ వరకు పొడిగించిన విషయం విధితమే.

### కేజ్రీవాల్ బెయిల్ ఉత్తర్వులపై

## ఢిల్లీ హైకోర్టు స్టే



న్యూఢిల్లీ: ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ బెయిల్ ఉత్తర్వులపై ఢిల్లీ హైకోర్టు స్టే విధించింది. కేజ్రీవాల్కు బెయిల్ ఇవ్వడాన్ని సవాల్ చేస్తూ ఇడి హైకోర్టుకు వెళ్లింది. ట్రయల్ కోర్టు ఇచ్చిన బెయిల్ ఉత్తర్వులపై ఢిల్లీ హైకోర్టు స్టే విధించింది. ఇడి పిటిషన్పై విచారణ పూర్తయ్యే వరకు బెయిల్ ఇవ్వకూడదని కోర్టు తెలిపింది. గురువారం ఢిల్లీ మద్యం స్కామ్ సంబంధిత మనీలాండరింగ్ కేసులో ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కు ఢిల్లీ కోర్టు బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే. ప్రత్యేక న్యాయమూర్తి నియాయ్ బిందు ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ దశలోనే ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఇడి) ఈ బెయిల్ ఆదేశాలను కనీసం 48 గంటల పాటు నిలిపివేయాలని, తాము ఎగువకోర్టుకు వెళ్లేందుకు వీలు కల్పించాలని వేడుకుంది. అయితే ఈ అభ్యర్థనను ప్రత్యేక న్యాయమూర్తి తోసిపుచ్చారు. కేజ్రీవాల్ రూ 1 లక్ష పూచీకత్తుతో విడుదలకు ఆదేశించిన కోర్టు కొన్ని షరతులు విధించిన విషయం విధితమే

## రేవంత్ రెడ్డి రైతు పక్షపాతి: పోచారం

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు పక్షపాతి అని, రైతుల కోసం పాటుపడే వ్యక్తి అని బిఆర్ఎస్ ఎంఎల్ఏ పోచారం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రేవంత్రెడ్డి స్వయంగా పోచారం శ్రీనివాస్ రెడ్డి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. రేవంత్ సమక్షంలో పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఆయన కుమారుడు భాస్కర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పోచారం మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి రైతులకు మంచి చేస్తున్నారని ప్రశంసించారు. రేవంత్ చేపడుతున్న రైతు అనుకూల పనులకు గర్విస్తున్నామని, రేవంత్ యువకుడు అని, మరో 20 ఏళ్లు రాష్ట్రాన్ని పాలించే సత్తా ఉందని పోచారం మెచ్చుకున్నారు.



### తొలి రోజు 172 మంది సభ్యుల...

## ప్రమాణ స్వీకారం



అమరావతి: ఏపీ అసెంబ్లీ సెషన్ రేపటికి వాయిదా పడింది. అంతకుముందు ఎమ్మెల్యేలతో ప్రమాణ స్వీకారం చేయించారు ప్రొటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్య చౌదరి. ముందుగా సీఎం నారా చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యేగా ప్రమాణం చేయగా ఆ తరువాత డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రమాణ స్వీకారం చేశారు. వీరి తర్వాత మంత్రులు ఒక్కొక్కరిగా ప్రమాణాన్ని పూర్తి చేశారు. మంత్రుల ప్రమాణ స్వీకారం పూర్తి కాగానే మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ ప్రమాణం చేశారు. ఆ తరువాత ఎమ్మెల్యేలు ఒక్కొక్కరిగా ప్రమాణ స్వీకారం చేశారు. మొత్తం 175 మంది ఎమ్మెల్యేలు ఉండగా 172 మంది ఇవాళ ప్రమాణం చేయగా వ్యక్తిగత కారణాలతో ముగ్గురు సభ్యులు సభకు హాజరుకాలేకపోయారు.

హాజరుకాని జీవీ ఆంజనేయులు, వనమాడి వెంకటేశ్వరరావు, పితాని సత్యనారాయణ రేపు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇక ప్రమాణం పూర్తి చేసిన ఎమ్మెల్యేలకు శాసనసభ వ్యవహారాల కార్యాలయం రూల్స్ బుక్, రాజ్యాంగ పుస్తకాలతో కూడిన కిట్ బ్యాగును అందజేసింది.

ఇదిలా ఉండగా అసెంబ్లీ స్పీకర్ పదవికి చింతకాయల అయ్యన్నపాత్రుడు నామినేషన్ దాఖలు చేశారు. అతని తరపున కూటమి సభ్యులు నామినేషన్ దాఖలు చేయగా.. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు లోకేశ్, పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు, సత్యకుమార్, నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు. శాసన సభ సమావేశాలు ప్రారంభమయ్యాయి. అసెంబ్లీలో ఎంఎల్ఎల ప్రమాణస్వీకార కార్యక్రమం జరిగింది. ప్రొటెం స్పీకర్ బుచ్చయ్య చౌదరి టిడిపి, జనసేన, వైఎస్‌పి, బిజెపి సభ్యుల చేత ఎంఎల్ఎలుగా ప్రమాణం చేయించారు. సిఎం చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రులు అనిత, అచ్చెన్నాయుడు, టిజి భరత్, కందుల దుర్గేష్, ఎన్. ఎండి ఫరూక్, బిసి జనార్థన్ రెడ్డి, పయ్యావుల కేశవ్, లోకేష్, నాదెండ్ల మనోహర్, నారాయణ, పార్థసారథి, నిమ్మన రామానాయుడు, ఆనం రామనారాయణ రెడ్డి, రామ్ ప్రసాద్ రెడ్డి, గొట్టిపాటి రవి కుమార్, కొల్లు రవీంద్ర, సంధ్యారాణి, సత్యకుమార్, అనగాని సత్యప్రసాద్, సవిత, డిబివి



స్వామి, కొండపల్లి శ్రీనివాస్, వాసం శెట్టి, సుభాష్, వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డిలు ఎంఎల్ఎలుగా ప్రమాణం చేశారు. వెంకటపాలెంలో ఎన్టిఆర్ విగ్రహానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివాళులర్పించారు. అనంతరం అసెంబ్లీకి వెళ్లిన సభ మెట్లకు బాబు ప్రణమిల్లారు. ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు రెండున్నర సంవత్సరాలు తరువాత సభలో అడుగుపెట్టాడు. కుటుంబ సభ్యులపై అనాటి అధికార పక్షం అభ్యంతరకరమైన వ్యాఖ్యలతో చంద్రబాబు హింసించింది. నాడు సభ నుంచి అవేదనతో బాబు బయటకు వెళ్లారు. సిఎంగానే మళ్లీ శపథంలో అడుగుపెడుతానని2021లో చంద్రబాబు శపథం చేశారు. శపథం నిలబెట్టుకుంటూ అసెంబ్లీలో చంద్రబాబు అడుగుపెట్టారు. నాలుగోసారి సిఎంగా చంద్రబాబు శుక్రవారం సభకు వచ్చారు.

## ఈడీ, ఐటీ దాడులతో వేధింపులు.. హరీశ్ రావు



హైదరాబాద్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిపక్ష ఎమ్మెల్యేలను ఈడీ, ఐటీ దాడులతో వేధిస్తున్నాయని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఆరోపించారు. గురువారం పటాన్?చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఇంట్లో ఈడీ సోదాలు జరిగిన నేపథ్యంలో శుక్రవారం ఎమ్మెల్యే సోదరుడు మధుసూదన్ రెడ్డి ఇంటికి హరీశ్ వచ్చారు. ఈడీ అధికారుల సోదాలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన తోపాటు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, మాణిక్ రావు, మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ వచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఇంట్లో ఎలాంటి అవినీతి ఆస్తులు దొరకలేదని అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను భయపెట్టి లొంగదీసుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. బిహార్, గుజరాత్?లలో నీట్ ప్రశ్నాపత్రాలను అమ్ముకున్నారని ధ్వజమెత్తారు. ప్రశ్నాపత్రాలు లీకవుతున్నా అధికారులు ఎందుకు వారిపై దాడులు చేయటం లేదని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో లక్ష కుటుంబాలు నీట్ పరీక్ష రాశాయి. వారి భవిష్యత్తు అయోమయంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.

## త్వరలో హెల్త్ పాలసీపై నిర్ణయం

### - మంత్రి దామోదర రాజనర్సింహ



హైదరాబాద్ : హెల్త్ పాలసీపై త్వరలో ఒక నిర్ణయం తీసుకుంటామని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. శుక్రవారం ఉస్మానియా ఆస్పత్రిలో నూతన ఎంఆర్ఐ, మెడికల్ ఓపీ, రెనోవేటేడ్ కిచెన్ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి రాజనర్సింహ మాట్లాడుతూ ఉస్మానియా ఆస్పత్రిలో మెరుగైన వైద్యసేవలు అందేవిధంగా చర్యలు తీసుకుంటానని చెప్పారు. ఈ ఆస్పత్రికి తాను రావడం ఇదే మొదటిసారి అన్నారు. మెరుగైన వైద్యం అందించాలనే తపన తమ ప్రభుత్వానికి ఉందన్నారు. వైద్య చికిత్స అందించే ప్రొసీజర్స్ పెంచామని, చికిత్స అందించే విషయంలో ధరలను కూడా సవరించామని తెలిపారు. క్యాన్సర్, ట్రామా కేర్ గురించి సమీక్ష చేశామన్నారు. ప్రాథమిక ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేయాలనేది తమ లక్ష్యమని స్పష్టం చేశారు. అలాగే నర్సింగ్ విద్యార్థులకు హాస్టల్ భవనాలు నిర్మిస్తామన్నారు.

### యోగా, ధ్యానంతో...

## ఏకాగ్రత పెరుగుతోంది



న్యూఢిల్లీ: పదేళ్లుగా ప్రపంచ వ్యాప్తంగా యోగా దినోత్సవం ఘనంగా జరుపుకుంటున్నామని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. విదేశాల్లో యోగా చేసే వారి సంఖ్య క్రమంగా పెరుగుతోందని, జర్మనీలో ఇవాళ కోటిన్నర మంది నిత్యం యోగా చేస్తున్నారని, ప్రపంచ యోగా గురువుగా భారత్ మారిందన్నారు. నేడు పదో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా జరిగింది. శ్రీనగర్లోని డాల్ సరస్సు నద ఒడ్డున యోగా దినోత్సవానికి ప్రధాని నరేంద్ర మోడీ హాజరయ్యారు. షేర్-ఏ-కశ్మీర్ సమావేశ కేంద్రం వద్ద ప్రధాని మోడీ యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 2015లో తొలిసారి యోగా గురించి ప్రస్తావించాక మార్పు మొదలైందని, యోగా నేర్పేందుకు వందల సంఖ్యలో సంస్థలు వెలిశాయని, యోగాతో శారీరకంగా, మానసికంగా మార్పులు వస్తాయని, యోగా నేర్పే మహిళలకు పద్మ శ్రీ అవార్డు కూడా దక్కిందని మోడీ ప్రశంసించారు.

### ప్రజావాణిలో...

## 575 దరఖాస్తులు

హైదరాబాద్: మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజా భవన్ లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణిలో దరఖాస్తుల పర్వం కొనసాగింది. రాష్ట్ర ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి దరఖాస్తులను స్వీకరించారు.

శుక్రవారం నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం 575 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో రెవెన్యూ శాఖకు సంబంధించి 185, హౌసింగ్ కు సంబంధించి 64దరఖాస్తులు ఉన్నాయి. పౌర సరఫరాల శాఖకు సంబంధించి 50, పంచాయితీ రాజ్ కుచెందినవి 43, హోం శాఖకు సంబంధించినవి 191 దరఖాస్తులు నమోదు అయ్యాయి. ప్రజావాణి ప్రత్యేక అధికారి,మున్సిపల్ శాఖ సంచాలకులు దివ్య, సంబంధిత శాఖల అధికారులు పాల్గొని దరఖాస్తులు స్వీకరించి ఫైల్ నంబరు ఇచ్చారు.



## సంపాదకీయం

# మానసిక ఉల్లాసానికి 'యోగా'...!

యోగా అనే పదం సంస్కృతం నుంచి వచ్చింది. "యుజ" అనే పదం నుంచి వచ్చింది. యుజ అంటే దేన్నయినా ఏకం చేయడం.. లేదా చేరడం అని అర్థం. అంటే.. శరీరాన్ని, మనసును ఏకం చేయడమే యోగా ఉద్దేశం. జూన్ 21నే యోగాడేను జరు పుకోవడానికి పెద్ద కారణమే ఉంది. జూన్ 21.. ఉత్తరా ర్ధగోళంలో అత్యధిక పగటి సమయం ఉన్న రోజు. ప్రపంచం లోని పలు ప్రాంతాల్లో ఆ రోజుకు పగలు ఎక్కువగా ఉన్న రోజుగా ప్రత్యేకత కూడా ఉంటుంది. ఆ గుర్తింపు తోనే .. అదే రోజును "అంతర్జాతీయ యోగా దినోత్సవం"గా జరుపు కోవాలని నిర్ణయించారు. యోగా ఇప్పటిదేమీ కాదు.. దాదాపు 5000 ఏళ్ల నాటి చరిత్ర ఉంది యోగాకు. యోగను శాస్త్రీయంగా క్రోడీకరించిన వారిలో ఆద్యుడు పతంజలి అష్టాంగ యోగా, అయ్యంగార్, విన్యాస యోగా కూడా ఈ క్రమంలో రూపు దిద్దుకున్నవే. 'అ ' పతంజలి మహర్షి సిద్ధం చేశారని చెబుతారు. ఉ పనిషత్తులలోను, భగవద్గీతలోను యోగా ప్రస్తావన ఉంది. మొండి రోగాలను సైతం నయం చేయగల మహత్తర శక్తి యోగా ఉందని పరిశోధనల్లో తేలింది. యోగా చేయడం వల్ల శారీరకంగా, మానసికంగా, ఆధ్యాత్మికంగా ఎన్నో ప్రయోజనాలు ఉంటాయి. యోగా వల్ల కలిగే ఆ ప్రయోజనాల గురించి ప్రజలను చైతన్యం చేయడమే "యోగా డే" ముఖ్య ఉద్దేశం. యుగయుగాలుగా మన సనాతన భారత సంప్రదాయంలో ఇమిడి ఉండి, పూర్వీకులెందరో తమ శారీరక, మానసిక ఉల్లాసానికి అనాదిగా ఆచరించిన సాధనం 'యోగ సాధన'. ప్రాచీన కాలం నుండి ఎందరో మునులు, యతులు, ఋషులు, యోగులు తమ తపోనిష్టకు అనారోగ్యం అడ్డు కాకుండా కనిపెట్టిన "ఆసనాలు", ఆచరించిన శ్వాస సంబంధిత "ప్రాణాయామాలు", క్రమంగా మనకు 'యోగా' పాఠాలుగా మారాయి అనడం అతిశయోక్తి కాదు ఆ కాలంలోనే 'పతంజలి' మహర్షి మన వేదాలు, ఉపనిషత్తుల ఆధారంగా స్వయంగా 'యోగ దర్శిని' అనే గ్రంథాన్ని రచించారు. ఈ తాళ పత్ర గ్రంథం ఆధారంగానే ప్రపంచ వ్యాప్తంగా, ఎందరో యోగా గురువులు తమ సాధనలను, అనుభవాలను రంగరించి వేలాది యోగా పుస్తకాలను రంచించారు. ఇంకా రచిస్తూనే ఉన్నారు. పతంజలి మహర్షి భావనలో యోగా అనేది 'అష్టాంగ యోగం'. అంటే ఈ యోగా అనే శాస్త్రాన్ని "యమము, నియమము, ఆసనము, ప్రాణాయామము, ప్రత్యాహారము, ధారణ, ధ్యానం, సమాధి" అనే ఎనిమిది భాగాలుగా విశ్లేషించి చెప్పారు పతంజలి మహర్షి. ఈ ప్రాచీన పద్ధతులను ఆచరిస్తూ విశ్వవ్యాప్తంగా ఎందరో యోగ సాధకులుగా, యోగా గురువులుగా కొనసాగుతున్నారు. యోగాకు సంబంధించిన యోగశాస్త్రాన్ని ప్రపంచానికి పరిచయం చేసింది భారతీయులే. భారతదేశంలో పురుడు పోసుకున్న యోగా నేడు ప్రపంచమంతా పాకింది. ఐదు సహస్రాబ్దాలకు పైగా భారతీయ జీవన విధానంలో అంతర్భాగమైన యోగవిద్యను యావత్ ప్రపంచం ఎప్పటి నుంచో అనుసరిస్తుంది. అందుకే.. యోగాను ప్రపంచ వ్యాప్తం చేయడం కోసం ప్రతి సంవత్సరం యోగాడేను నిర్వహిస్తారు. ప్రతి సంవత్సరం ఒక నినాదంతో యోగా డేను నిర్వహిస్తారు. 2500 ఏళ్ల క్రితం సాధువులు యోగా సాధనలు చేసేవారని యూనివర్సిటీ ఆఫ్ లండన్ కు చెందిన పరిశోధకుడు, సీనియర్ అధ్యాపకుడు డాక్టర్ జిమ్ మల్లిన్సన్ అభిప్రాయం. ఆయన యోగా చరిత్ర మీద అధ్యయనం చేస్తున్నారు. అప్పట్లో స్థిరంగా ఒక భంగిమలో ఉంటూ యోగా చేసేవారని, ప్రస్తుతం యోగా శిక్షణ కేంద్రాల్లో మనం చూస్తున్న శారీరకపరమైన ఆసనాలు అప్పట్లో ఉండేవి కాదని మల్లిస్సన్ వివరించారు. జూన్ 21 న యోగా దినోత్సవం జరపాలని ఐక్యరాజ్యసమితికి ప్రధాని మోదీ సూచించారు. 2014లో మోదీ ఐక్యరాజ్య సమితికి ప్రతిపాదించడంతో తొలి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని 2015లో నిర్వహించారు. 2015, జూన్ 21 ప్రపంచ వ్యాప్తంగా మొదటి అంతర్జాతీయ యోగా డేను నిర్వహించారు. భారత్లో ప్రధాని మోదీ.. న్యూఢిల్లీ లోని రాజథ్ లో నిర్వహించారు. ఆ వేడుకలకు చాలా దేశాలకు చెందిన నేతలు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఆరోజు ప్రధాని మోదీతో పాలు వేల మంది యోగా చేశారు. 84 దేశాల నుంచి వచ్చిన నేతలతో పాటు మొత్తం 35985 మంది ఆరోజు మోదీతో పాటు యోగా చేసి రెండు గిన్నిస్ రికార్డులను నెలకొల్పారు. ఉరుకుల పరుగుల జీవితంలో ప్రశాంతత లేకుండా పోతోందని చాలామంది అంటుంటారు. కానీ, రోజూ సమయం దొరికనప్పుడు చిన్నచిన్న యోగా ఆసనాలు వేయడం మొదలుపెడితే ప్రశాంతత మెరుగు పడుతుంది. గడచిన శతాబ్ద కాలంలో ప్రపంచీకరణలో భాగంగా యోగా కూడా అనేక రూపాలు తీసుకుంది. విభిన్నమైన కొత్త ఆసనాలు ఆచరణలోకి వచ్చాయి. చాలా దేశాల్లో యోగాకు ప్రాధాన్యత కూడా బాగా పెరిగింది. నిత్యం మన దైనందిన జీవితంలో ఎదురయ్యే పలురకాల వ్యాపకాల మూలంగా తెలియకుండానే మనం శారీరక, మానసిక రుగ్మతలకు గురవుతుండడం సహజం. తద్వారా అనారోగ్యంతో రోగాల బారిన పడడమే కాకుండా మానసిక ఆందోళనలతో ప్రశాంతతను కోల్పోవడం కూడా జరుగుతుంది. ప్రస్తుత తరుణంలో 'యోగ' సాధనకు మించిన సాధనం మరొకటి లేదని నిస్సంకోచంగా చెప్పవచ్చు.

# యోగాతో ఆరోగ్యంతో పాటుగా మేధాశక్తి పెరుగుతుంది





**శామీర్ పేట, (గరుడ వార్త):** ప్రతి ఒక్కరూ యోగా సాధన చేస్తూ జీవనం సాగించగలిగితే ఆరోగ్యంగా, ప్రశాంతంగా జీవిస్తారని సిహెచ్ ప్రశాంతి అన్నారు. శుక్రవారం శామీర్ పేట లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళ డిగ్రీ , పీజీ కళాశాల (జగద్గిరిగుట్ట) లో ప్రిన్సిపాల్ డాక్టర్ ఇశ్రత్ ఆధ్వర్యంలో ప్రపంచ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులకు యోగాసనాలను వివరించడానికి కన్హ శాంతివనం నుంచి ప్రశాంతి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ప్రశాంతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నిత్యం యోగా నిర్వహిస్తే వారు ఆరోగ్యంగా జీవిస్తారని తెలిపారు. యోగ రోజు చేస్తే ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత నెలకొంటుందని చెప్పారు. విద్యార్థులు ప్రతిరోజు యోగా చేస్తే వారి ఆలోచన విధానం దెబ్బతినకుండా చదువుపై దృష్టి సారించవచ్చన్నారు. ప్రతిరోజు యోగా, ధ్యానం చేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ లోని ఐటీ బాలికల ఎన్ సీ సీ కోఆర్డినేటర్ స్రవంతి, గురుకుల కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**విజ్ఞాన భారతిలో యోగా దినోత్సవం....**

తూముకుంటలోని విజ్ఞాన భారతి పాఠశాలలో ప్రిన్సిపల్ జంగారెడ్డి ఆధ్వర్యంలో ప్రపంచ యోగా దినోత్సవం నిర్వహించారు. ఉపాధ్యాయులు విద్యార్థులు కలిసి యోగ చేశారు. కరస్పాండెంట్ హనుమంత్ రెడ్డి యోగాతో కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. ప్రతిరోజు సమయం కేటాయించి యోగా చేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**తుర్కపల్లి లో....**

శామీర్ పేట మండలంలోని తుర్కపల్లి లో ని సెయింట్ మేరీస్ సెంట్రల్ స్కూల్ లో ప్రపంచ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. హై స్కూల్ విద్యార్థులు యోగ చేసి చూపించి అబ్బురపరిచారు, ప్రైమరీ విద్యార్థులు యోగా అని ఆంగ్లపదాల ఆకృతిలో కూర్చొని ప్రదర్శనలు చేశారు. పాఠశాల విద్యార్థులు అందరూ కలిసి యోగా యొక్క సింబల్ ఆకారంలో కూర్చొని అందరిని ఆకర్షించారు. పాఠశాల కరస్పాండెంట్ ఏళ్లు వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ యోగా మానవ జీవితంలో ఎంతో ముఖ్యమైనదని, యోగా చేయడం వల్ల విద్యార్థులలో మేధాశక్తి పెరుగుతుందని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలో ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ అన్వర్, స్కూలు ఇంచార్జ్ గ్రేస్ మేడం, గౌసియా మేడం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


## తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ కొరకు మండల స్థాయి ఎంపిక పోటీలు



**శామీర్ పేట, (గరుడ వార్త) :** ఈనెల 24న తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ లో అడ్మిషన్లు కొరకు మండల స్థాయి ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ వసంతకుమారి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శామీర్ పేట, మూడు చింతలపల్లి మండలాల పరిధిలో 4వ తరగతి విద్యార్థులు తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక పోటీలలో పాల్గొనాలని తెలిపారు. ఈ నెల 24న మండల కేంద్రం శామీర్ పేట మినీ స్టేడియంలో ఈ ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. స్పోర్ట్స్ స్కూల్లో నాలుగో తరగతి ప్రవేశానికి గాను 01-09-2015 నుంచి 31-08-2016 మధ్యకాలంలో జన్మించిన వారు అర్హులని తెలిపారు. ఎంపిక పోటీలకు వచ్చే విద్యార్థులు పుట్టిన తేదీ ధృవపత్రం, ఆధార్ కార్డు, ప్రస్తుత పాఠశాల బోనా ఫైడ్, మూడవ తరగతి ప్రోగ్రెస్ కార్డు, 5 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో జూన్ 24 వ తారీకు శామీర్ పేట మినీ స్టేడియంలో ఉదయం 9 గంటలకు హాజరు కావాలని చెప్పారు. మరిన్ని వివరాలకు 95024 56329, 91821 33856, 97048 16313 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని ఆమె తెలిపారు.

## ఆ రెండు టీడీపీ కోటాలోకే 45 నుంచి 40కి తగ్గిన బలం

**విజయవాడ, జూన్ :** ఎన్నికల ముందు నలుగురు ఎమ్మెల్సీలపై అనర్హత వేటు వేసిన వైసీపీ తన గొయ్యి తానే తవ్వుకున్నట్లైంది. ఎమ్మెల్యే కోటాలో ఇద్దరు, స్థానిక సంస్థల కోటాలో గెలుపొందని మరో ఇద్దరిని అనర్హులుగా ప్రకటించడంతో మండలిలో వైసీపీ బలం తగ్గింది. వేటు వేయకుండా ఉంటే కనీసం ఆ నలుగురు టెక్నికల్గా అయినా వైసీపీ సభ్యులుగా సభలో ఉండేవారు. ఇప్పుడు ఎమ్మెల్యే కోటాలో ఖాళీ అయిన ఆ రెండు స్థానాలకు ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైంది. వైసీపీకి సభలో కనీసం పోటీ చేసే బలం కూడా లేకపోవడంతో ఆ రెండు స్థానాలు ఏకగ్రీవం కానున్నాయి. టీడీపీ నుంచి మండలిలో అడుగుపెట్టే ఆ ఇద్దరు ఎవరనేది ఆసక్తికరంగా మారింది.ఎన్నికలకు ముందు టీడీపీకి మద్దతు పలికారని ఎమ్మెల్సీలపై అర్ధరాత్రి పూట అనర్హతా వేటు వేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది వైసీపీ ప్రభుత్వం.. అయితే అది ఆ పార్టీకే రివర్స్ అవుతోంది. ఎందుకంటే ఆ ఖాళీలన్నీ టీడీపీ ఖాతాలో చేరిపోతున్నాయి. మొత్తం నలుగురు ఎమ్మెల్సీలపై అనర్హతా వేటు వేశారు. అందులో ఎమ్మెల్యే కోటాలో ఇద్దరు ఉన్నారు. మరో ఇద్దరు స్థానిక సంస్థల కోటాలో గెలిచారు. కడప జిల్లాకు చెందిన సి.రామచంద్రయ్య, అనంతపురం జిల్లాకు చెందిన ఇక్బాల్ ఎమ్మెల్యే కోటాలో వైసీపీ ఎమ్మెల్సీలుగా గెలిచారు. వారిద్దరు టీడీపీలో చేరడంతో అనర్హత వేటు వేయించారు జగన్.ఆ ఇద్దరు రాజీనామాలు ఇచ్చినా అనర్హతా వేటు వేయించారు. ఇప్పుడు ఉపఎన్నికల షెడ్యూల్ వచ్చింది. ఏపీలో రెండు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాల ఉప ఎన్నికలకు ఈసీ షెడ్యూల్ విడుదల చేసింది. ఈ నెల 25న నోటిఫికేషన్ విడుదల కానుంది. నామినేషన్ల దాఖలుకు జులై 2 తుది గడువిచ్చింది. ఉపసంహరణకు ఆ నెల 5 వరకు గడువు ఉంది. జులై 12న పోలింగ్ నిర్వహించనున్నారు. అదే రోజు ఫలితాలు వెల్లడి కానున్నాయి.ఇప్పుడు ఉన్న బలాబలాలను చూస్తే 11 మంది ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్న వైసీపీకి అసలు పోటీ చేసే చాన్స్ కూడా లేదు. అంటే రెండు స్థానాలు ఏకగ్రీవం అవుతాయి. అనర్హతా వేటు వేయకపోతే.. కనీసం సాంకేతికంగా అయినా వారు వైసీపీ సభ్యులుగా ఉండేవారు. వైసీపీ తిరిగి అధికారంలోకి వస్తామన్న ధీమాకు పోయి.. ఆ అవకాశాన్ని కూడా కోల్పోయింది.2018లో వైసీపీలో చేరిన సి.రామచంద్రయ్యను. 2021లో ఎమ్మెల్సీ పదవి వరించింది.ప్రస్తుతం ఆయనకు మరో మూడేళ్లకుపైగా పదవీకాలం ఉంది. టీడీపీలో రాజకీయం జీవితం ప్రారంభించి మంత్రిగా, రాజ్యసభ సభ్యుడిగా పనిచేసిన రామచంద్రయ్య తర్వాత పీఆర్పీ బాట పట్టి.. దాని విలీనం తర్వాత కాంగ్రెస్ చలవతో ఎమ్మెల్సీ అయ్యి, మరో సారి మంత్రిగా కూడా పనిచేశారు .. తర్వాత వైసీపీలో చేరి పదవి దక్కించుకున్నారు. కాంగ్రెస్, వైసీపీల్లో ఉన్నప్పుడు ఆయన చంద్రబాబును ఒక రేంజ్లో టార్గెట్ చేసిన చరిత్ర ఉంది. ఆ క్రమంలో ఈ సారి టీడీపీ ఆయనకు మరో అవకాశం ఇవ్వడం డౌటే




అంటున్నారు.మరో మాజీ ఎమ్మెల్సీ షేక్ మహ్మద్ ఇక్బాల్ అనంతపురం జిల్లాలోని హిందూపురం నేత .. 2019 ఎన్నికల్లో వైసీపీ నుంచి హిందూపురంలో నందమూరి బాలకృష్ణపై పోటీ చేసి 18 వేల ఓట్ల తేడాతో ఓడిపోయారు. వైసీపీ అధికారంలోకి రాగానే ఆయన్ని 2019లో ఎమ్మెల్సీని చేసింది. 2021లో రెండో సారి ఎమ్మెల్యే కోటాలో మరోసారి ఎమ్మెల్సీ అవకాశమిచ్చింది. ఆయన పదవీ కాల 2027 మార్చి వరకు ఉంది. హిందూపురం నుంచి మరోసారి పోటీ చేయాలని భావించిన ఇక్బాల్కు జగన్ టికెట్ నిరాకరించడంతో.. ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి టీడీపీలో చేరిపోయారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రికమండేషన్తో బెంగళూరు సాఫ్ట్వేర్ ఉద్యోగిని దీపికను తీసుకొచ్చి హిందూపురంలో బాలయ్యపై నిలబెట్టిన వైసీపీ బొక్కబోర్లా పడింది. ఇక్బాల్ చేరిక టీడీపీకి ప్లస్ అయి.. 32,597 ఓట్ల మెజార్టీతో బాలయ్య హ్యాట్రిక్ విజయం నమోదు చేశారు. ఆ క్రమంలో ఈ సారి మాజీ ఐపీఎస్ అయిన ఇక్బాల్కు మైనార్టీ కోటాలో చంద్రబాబు ఛాన్స్ ఇస్తారంటున్నారు.ఇక రెండో స్థానానికి టీడీపీ ఎవరికి అవకాశం ఇస్తుందనేది ఆసక్తి రేపుతోంది. రేసులో పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ ముందు కనిపిస్తున్నారు. జనసేనాని పవన్కళ్యాణ్ కోసం తన సీటు త్యాగం చేసిన ఆయన పవన్ విజయంలో కీలక పాత్ర పోషించారు. పవన్ 70,279 మెజార్టీతో తొలిసారి ఎమ్మెల్యేగా ఘనవిజయం సాధించడం వెనుక వర్మ పోషించిన రోల్ని ఎవరూ కాదనలేదు. అసలు వర్మ సీటు త్యాగం చేసినప్పుడే మొట్టమొదటి ఎమ్మెల్సీ పదవి ఆయనకు ఇస్తానని చంద్రబాబు హామీ ఇచ్చి ఉన్నారు. ఆయన్ని ఎమ్మెల్సీ చేయాలని పవన్ కూడా పట్టుబట్టే అవకాశం కనిపిస్తుంది.ఇక విశాఖపట్నంకు చెందిన వంశీకృష్ణయాదవ్ స్థానిక సంస్థల కోటాలో ఏకగ్రీవంగా ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. ఆయన దానికి రాజీనామా చేసి విశాఖ సౌత్ నుంచి జనసేన అభ్యర్థిగా పోటీ చేసి ఎమ్మెల్యే అయ్యారు. ఆయన రాజీనామాను ఆమోదించకుండా వైసీపీ అనర్హత వేటు వేసి విమర్శలు మూటగట్టుకుంది. విజయనగరం జిల్లా స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా 2021లో ఎన్నికైన ఇందుకూరి రఘురాజుపై కూడా వేటు పడటంతో ఆ స్థానం కూడా ఖాళీ అయింది.

## అధునాతన సాంకేతిక కేంద్రాలుగా మన ఐటీఐలు

### టిపిసిసి అధికార ప్రతినిధి భవాని రెడ్డి

**హైదరాబాద్:** అధునాతన సాంకేతిక కేంద్రాలుగా మన ఐటీఐలు అని టిపిసిసి అధికార ప్రతినిధి భవాని రెడ్డి అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 2324 కోట్ల చేపట్టిన ఐటీఐల ఆధునీకరణ కేంద్రాన్ని భవాని రెడ్డి నేడు మల్లేపల్లి ఐటీఐ సందర్శించి విధి విధానాల గురించి మాట్లాడారు. ఆధునిక పరిశ్రమల (ఇండస్ట్రీ 4.0) అవసరాలకు తగినట్లుగా యువతను తీర్చిదిద్దేందుకుగానూ రాష్ట్రం లోని 65 ఐటీఐలను ఆధునిక సాంకేతిక కేంద్రాలుగా (ఏటీసీ) మార్చాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఏటీసీలుగా అప్ గ్రేడ్ చేసేందుకురాష్ట్ర ప్రభుత్వం టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ (టీటీఎల్)తో పదేళ్ల అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకుంది. ఏటీసీలకు సంబంధించిన ముఖ్య అంశాలు.

- ఆధునిక పరిశ్రమలకు అవసరాలకు అనుగుణంగా ఏటీసీల్లో యువతకు శిక్షణ ఇస్తారు. ఇందుకోసం అధునాతన సామగ్రి, సాంకేతికత ఏర్పాటు.
- శిక్షణ ఇచ్చేందుకు 130 మంది నిపుణులను టీటీఎల్ నియమించింది వారు ఊూ లకు శిక్షణ ఇస్తారు.
- ఏటీసీల్లో ఏటా 15,860 మందికి ఆరు రకాల దీర్ఘ కాల (లాంగ్ టర్మ్) కోర్సుల్లో, 31,200 మందికి 23 రకాల స్వల్ప కాలిక (షార్ట్ టర్మ్) కోర్సుల్లో శిక్షణ అందిస్తారు.
- గత పదేళ్లలో రాష్ట్రంలోని ఐటీఐల్లో కేవలం 1.5 లక్షల మంది మాత్రమే శిక్షణ పొందారు. ఈ ఏటీసీలతో రానున్న పదేళ్లలో నాలుగు లక్షల మంది శిక్షణ పొందుతారు.
- ఏటీసీలు కేవలం వివిధ కోర్సుల్లో శిక్షణకే పరిమితం కాకుండా నైపుణ్యాభివృద్ధి కేంద్రాలుగా పని చేస్తాయి. అలాగే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలతో పాటు చిన్న, సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమలు, భారీ పరిశ్రమలకు సాంకేతిక కేంద్రాలుగానూ (టెక్నాలజీ హబ్) పని చేస్తాయి.
- ఏటీసీల్లో వివిధ కోర్సుల్లో శిక్షణ పొందిన వారికి టీటీఎల్ ఉద్యోగ అవకాశాలను కల్పిస్తుంది.
- ఏటీసీలు భవిష్యత్తులో తమ సేవలను పాలిటెక్నిక్, ఇంజినీరింగ్ విద్యార్థులకు అందజేస్తాయి. అని భవాని రెడ్డి చెప్పుకొచ్చారు.

## హజ్ యాత్రలో 98 మంది భారతీయులు మృతి

మక్కా: హజ్ యాత్రలో చనిపోయిన వాళ్లలో 98 మంది భారతీయులున్నారని భారత విదేశాంగ శాఖ అధికారికంగా ప్రకటించింది. ఇవన్నీ సహజ మరణాలే అని వెల్లడించింది. ఇప్పటి వరకూ హజ్ యాత్ర కోసం లక్షా 75 వేల మంది సౌదీకి వెళ్లారని స్పష్టం చేసింది. అక్కడి భారతీయులకు ఎలాంటి సాయం అందించేందుకైనా సిద్ధంగానే ఉన్నామని ప్రకటించింది. ఇప్పటి వరకూ 10 దేశాలకు చెందిన దాదాపు 1,081 మంది యాత్రికులు ప్రాణాలు కోల్పోయినట్టు తేలింది. సరిగ్గా సౌదీలో వేసవి మొదలైనప్పుడే ఈ యాత్ర మొదలవుతుంది. ఫలితంగా అక్కడి వేడిని తట్టుకోలేక చాలా మంది చనిపోతున్నారు. గంటల కొద్దీ నడుస్తూ యాత్ర చేస్తారు. ఈ కారణంగానే డీహైడ్రేషన్కి గురవుతున్నారు. ఈ వారంలో సౌదీలో ఉష్ణోగ్రతలు 51 డిగ్రీలకుపైగానే నమోదయ్యాయి.ఎండల కారణంగా చనిపోతున్న వారి సంఖ్య ఏటా పెరుగుతోందని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆందోళన వ్యక్తం చేసింది. సాధారణం కన్నా 30 రెట్లు ఎక్కువగా మరణాలు నమోదయ్యే ప్రమాదముందని హెచ్చరించింది. కేంద్ర ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. హజ్ యాత్రకు వెళ్లాలనుకునే భారతీయులు వైద్య సాయం ఎలా పొందాలో వివరిస్తూ ఓ డాక్యుమెంట్ విడుదల చేసింది. పూర్తి స్థాయి మెడికల్ కేర్ అందించనుంది. ఫిట్నెట్ సర్టిఫికేట్స్ కూడా ఇవ్వనుంది. హెల్త్ కార్డులు ఇవ్వడంతో పాటు వ్యాక్సిన్లు కూడా అందించి యాత్రలో ఎక్కడా ఆరోగ్య సమస్యలు రాకుండా జాగ్రత్త పడనుంది.కొన్ని కీలక ప్రాంతాల్లో హెల్త్ డెస్క్లు అందుబాటులోకి తీసుకురానుంది. మరి కొన్ని చోట్ల వైద్య వసతులూ ఏర్పాటు చేసేందుకు కేంద్ర ఆరోగ్య శాఖ కసరత్తు చేస్తోంది.

## బీజేపీలోకి మిథున్ రెడ్డి

విజయవాడ: బీజేపీలో చేరేందుకు రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని జమ్మలమడుగు బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి మీడియాకు చెప్పారు. ఇప్పటికే మిథున్ రెడ్డి బీజేపీ అగ్ర నాయకత్వంతో టచ్ లోకి వెళ్లారని ప్రకటించారు. వైసీపీ ఖాళీ కావడం ఖాయంగా కన్పిస్తోందని స్వయంగా మిథున్ రెడ్డి కూడా బీజేపీ నాయకత్వంతో మాట్లాడుతున్నారని తెలిపారు. బీజేపీ ఒప్పుకుంటే అవినాష్ రెడ్డి మినహా వైసీపీ ఎంపీలంతా పార్టీ మారడానికి రెడీగా ఉన్నారన్నారు. కానీ వైసీపీ ఎంపీలు అవసరం లేదని బీజేపీ పెద్దలు చెబుతున్నాని అయినప్పటికీ తాము చేరుతామని మిథున్ రెడ్డి ఇంకా లాబీయింగ్ నడుపుతున్నారని ఆదినారాయణ రెడ్డి చెబుతున్నారు. తనతో పాటు బీజేపీలో చేరాల్సిందిగా తన తండ్రి పెద్దిరెడ్డి మీద కూడా మిథున్ ఒత్తిడి తెస్తున్నారని బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణ వెల్లడించారు. గత ఐదేళ్ల కాలంలో వివిధ శాఖల్లో జరిగిన అవినీతిపై విచారణ చేపట్టాలని సీఎం చంద్రబాబును కోరామన్నారు. మద్యం, ఇసుక మాఫియాల మీదే కాకుండా చాలా శాఖల్లో అవినీతి భారీ ఎత్తున జరిగిందని ఆరోపణలు చేశారు. విద్యుత్ రంగంలో స్మార్ట్ మీటర్లు, పీపీఏల్లో భారీ కుంభకోణాలు జరిగాయని.. జగన్ పై చర్యలు తీసుకోవాలని ఆదినారాయణ రెడ్డి కోరుతున్నారు. వైసీపీ గెలిచిది నాలుగు ఎంపీ స్థానాలు మాత్రమే. అందులో రాజంపేట , తిరుపతి , అరకు, కడప స్థానాలు ఉన్నాయి. రాజంపేట, తిరుపతి స్థానాలను పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి బలంతో గెలిపించుకున్నారు. పెద్దిరెడ్డి కుటుబంం నుంచి పోటీ చేసిన ముగ్గురూ విజయం సాధించారు. కానీ పెద్దిరెడ్డి టీడీపీని టార్గెట్ చేస్తూ అనేక కార్యక్రమాలు చేపట్టారు. చంద్రబాబుపై రాళ్ల దాడి వెనకు ఆయన ఉన్నారని ఆరోపణలు ఉన్నాయి. అలాగే కుప్పంలో చంద్రబాబును, హిందూపురంలో బాలకృష్ణను ఓడించేందుకు పెద్ద ఎత్తున ఖర్చు పెట్టారు. ఆయనకు మైనింగ్, మిల్క్, కాంట్రాక్ట్లు వంటి బిజినెస్ లు ఉన్నాయి. ఇప్పుడు ప్రభుత్వం టార్గెట్ చేస్తే తాము ఇబ్బంది పడతామని అనుకుంటున్నారు. బీజేపీలో ఉంటే సేఫ్ గా ఉంటామన్న ఉద్దేశంతో ఆ పార్టీ వైపు చూస్తున్నట్లుగా ప్రచారం జరుగుతోంది.ఆదినారాయణ రెడ్డి వారం రోజుల కిందట కూడా ఇలాంటి ఆరోపణలే చేశారు. అయితే అప్పుడు ఎవరూ ఖండించలేదు. మిథున్ రెడ్డి కూడా ఖండించలేదు.

## సింగరేణిని కాపాడండి

**హైదరాబాద్:** హైదరాబాద్ వెస్ట్ ఇన్ హోటల్‌లో పదో విడత కమర్షియల్ కోల్ మైన్ వేలం ప్రక్రియ కొనసాగుతోంది. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఈ వేలం ను ప్రారంభించారు. ఇందులో కేంద్ర బొగ్గుగనులశాఖ సహాయ మంత్రి సతీష్‌చంద్ర దూబే, తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కేంద్ర బొగ్గు గనుల శాఖ అధికారులు, సింగరేణి సీఎండీ బలరాం, బిడ్డర్లు పాల్గొన్నారు. మొత్తం దేశవ్యాప్తంగా 60 బొగ్గు గనుల బ్లాక్‌లను కేంద్రం వేలానికి ఉంచింది. ఈ వేలంలో తెలంగాణలోని శ్రావణపల్లి కోల్‌మైన్ కూడా ఉంది. శ్రావణపల్లి కోల్ మైన్‌లో 11.99 కోట్ల టన్నుల బొగ్గు నిక్షేపాలు ఉన్నట్లు గతంలో సింగరేణి గుర్తించింది. అయితే ఈ వేలం ప్రక్రియలో సింగరేణి పాల్గొంటుందా లేదా అనేది ఉత్కంఠ నెలకొంది.బొగ్గుగనుల వేలం ప్రక్రియను ప్రారంభించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి.. అన్ని పరిశ్రమలకు బొగ్గు ప్రాణాధారమన్నారు. తెలంగాణ ప్రభుత్వ వినతిని పరిశీలిస్తామని, ఈ విషయాన్ని ప్రధాని దృష్టికి తీసుకెళ్తానని కిషన్ రెడ్డి హామీనిచ్చారు. తెలంగాణ రాష్ట్రంతోపాటు సింగరేణి కార్మికులకు ఎలాంటి నష్టం జరగనివ్వమన్నారు. దాంతోపాటు నైని కోల్ బ్లాక్ విషయంలో ఒడిశాతో మాట్లాడి ఉత్పత్తి ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామన్నారు కిషన్‌రెడ్డి. బొగ్గు లేనిదే విద్యుత్ ఉత్పత్తి సాధ్యం కాదన్నారు. దేశంలో పెరుగుతున్న ఇంధన అవసరాలను తీర్చడానికే ఈ బొగ్గుగనుల వేలం ప్రక్రియ జరుగుతుందన్నారు. మార్కెట్‌లో బొగ్గుకు డిమాండ్ విపరీతంగా ఉందని తెలిపారు. హైదరాబాద్‌లో పరిశ్రమల కోసం ఒకప్పుడు పారిశ్రామికవేత్తలు ఆందోళన చేసేవారు. ఇప్పుడు వ్యవసాయం, కమర్షియల్, గృహ అవసరాలకు..తగినంతగా విద్యుత్ అందుబాటులో ఉందని కిషన్‌రెడ్డి తెలిపారు.శ్రావణపల్లి బ్లాక్‌ను నేరుగా సింగరేణికి ఇవ్వాలని కోరారు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. కిషన్‌రెడ్డి బొగ్గుగనుల శాఖ మంత్రిగా ఎంపిక కావడం సంతోషకరమని.. తెలంగాణలోని పరిస్థితులు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి బాగా తెలుసన్నారు. గత ప్రభుత్వం తప్పిదాలతో సింగరేణి సంస్థ రెండు సార్లు వేలంలో పాల్గొనలేదని చెప్పారు. శ్రవణపల్లి బ్లాక్‌ను సింగరేణికి కేటాయించాలని కోరుతూ కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి ప్రభుత్వం తరఫున కిషన్‌రెడ్డికి నివేదిక ఇచ్చారు భట్టి విక్రమార్క. తెలంగాణలోని 4 బొగ్గుగనుల బ్లాకులను వేలం వేయాలని కేంద్రం నిర్ణయించడం బాధాకరమని.. సింగరేణికి కొత్త గనులు కేటాయించాలని కోరారు.

=================

## బాపట్లలో దారుణం...

**గుంటూరు:** బాపట్ల జిల్లాలో దారుణం జరిగింది. చీరాల మండలం ఈపురుపాలెంలో ఓ మహిళను దుండగులు అత్యాచారం చేసి దారుణంగా హతమార్చారు. సమాచారం అందుకున్న పోలీసులు అత్యాచారం, హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితుల కోసం గాలిస్తున్నట్లు ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. మరోవైపు, ఈ ఘటనపై సీఎం చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళ హత్య జరిగిన ప్రాంతానికి వెళ్లాలని.. బాధిత కుటుంబాన్ని కలవాలని హోంమంత్రిని ఆదేశించారు. మృతురాలి కుటుంబానికి ప్రభుత్వం తరఫున అండగా ఉండాలని నిర్దేశించారు. కేసు దర్యాప్తులో అలసత్వం లేకుండా.. వేగంగా దర్యాప్తు చేసి నిందితులకు కఠిన శిక్ష పడేలా చూడాలని అన్నారు. సీఎం ఆదేశాలతో హోంమంత్రి వంగలపూడి అనిత ఘటనా స్థలానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ప్రభుత్వం తరఫున అండగా ఉంటామని భరోసా కల్పించారు. నిందితులను కఠినంగా శిక్షిస్తామని స్పష్టం చేశారు.

====================

## 3 రోజులు వానలే... వానలు

**హైదరాబాద్:** తెలంగాణకు వాతావరణ శాఖ కూల్ న్యూస్ అందించింది. రానున్న 3 రోజులు రాష్ట్రంలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ వెల్లడించింది. ఉపరితల ఆవర్తనం ప్రభావంతో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. హైదరాబాద్ నగరంలో శుక్రవారం భారీ వర్షం కురిసింది. ఈ క్రమంలో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. వర్షంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పాతబస్తీ, రాయదుర్గం, మాదాపూర్, గచ్చిబౌలి, కొత్తపేట సరూర్ నగర్, చంపాపేట్, సైదాబాద్, మాదన్నపేట్, మలక్‌పేట్, చాదర్‌ఘాట్, ఎల్బీనగర్ తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది.రాష్ట్రంలో రానున్న 3 రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. శనివారం.. ఆసిఫాబాద్, ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందన్నారు. ఆదివారం.. నిజామాబాద్, సిరిసిల్ల, జగిత్యాల, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని.. ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడతాయని వెల్లడించారు. గంటకు 30 - 40 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని చెప్పారు. సోమవారం.. సిద్ధిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, వికారాబాద్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, గద్వాల జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అన్నారు.అటు, ఏపీలోని కొన్ని జిల్లాల్లోనూ అక్కడక్కడ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. కోస్తా, రాయలసీమల్లో అక్కడకక్కడ శుక్రవారం వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని విశాఖ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. అల్లూరి జిల్లా, కాకినాడ, కోనసీమ, ఉభయగోదావరి, కృష్ణా జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని అన్నారు. శనివారం.. శ్రీకాకుళం, విజయనగరం, ఏలూరు, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని పేర్కొన్నారు.

---

## కొత్తగూడెంలోని ఓ ఇంట్లో పాములు ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా 32 నాగు పాము పిల్లలు

**భద్రాద్రి:** భద్రాద్రి కొత్తగూడెంలోని నెహ్రూ బస్తీకి చెందిన కరెంటు ఎలక్ట్రీషన్ రాజు అనే వ్యక్తి ఇంటి గోడకు ఉన్న రంధ్రంలో పాము పిల్లలు కనిపించడంతో రాజు స్నేక్ క్యాచర్ టీమ్ కు సమాచారం అందించాడు. స్నేక్ క్యాచర్ దత్తు బృందం కొన్ని గంటల పాటు శ్రమించి పెద్ద పాము తో పాటు మొత్తం 32 నాగు పాము పిల్లలను, పట్టుకుని ప్లాస్టిక్ డబ్బాలో బంధించారు.

# అపర మేధావి కొత్తపల్లి జయశంకర్....!



తెలంగాణ సిద్ధాంతకర్తగా పేరుపొందిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ (ఆగష్టు 6, 1934- జూన్ 21, 2011) వరంగల్ జిల్లా ఆత్మకూరు మండలం పెద్దాపూర్ గ్రామ శివారు అక్కంపేటలో జన్మించారు. తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీషు భాషల్లో మంచి ప్రావీణ్యం ఉన్న జయశంకర్ తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేసి ఆజన్మ బ్రహ్మచారిగా జీవించారు. ఆర్థిక శాస్త్రంలో పీహెచ్ డీ పట్టా పొంది, ప్రిన్సిపాల్ గా పనిచేసి కాకతీయ విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ వరకు ఉన్నత పదవులు పొందారు. 1969 తెలంగాణ ఉద్యమంలోనూ, అంతకు ముందు నాన్ ముల్కీ ఉద్యమంలో, సాంబార్- ఇడ్లీ గోబ్యాక్ ఉద్యమంలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఏర్పాటులో కె.చంద్రశేఖరరావుకు సలహాదారుగా, మార్గదర్శిగా వెన్నంటి నిలిచారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై పలు పుస్తకాలు రచించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కళ్ళారా చూడాలని తరుచుగా చెప్పేవారు. జయశంకర్ 2011, జూన్ 21న ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ముందే మరణించారు. 1934, ఆగస్టు 6న వరంగల్ జిల్లా ఆత్మకూరు మండలం అక్కంపేట లో జయశంకర్ జన్మించారు. తల్లి మహాలక్ష్మి, తండ్రి లక్ష్మీకాంత రావు. ఆయనకు ముగ్గురు అన్న దమ్ములు, ముగ్గురు అక్క చెల్లెళ్లు. జయశంకర్ తల్లిదండ్రులకు రెండో సంతానం. సొంత కుటుంబాన్ని నిర్మించు కోకుండా, తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేసి, ఆజన్మ బ్రహ్మచారిగా మిగిలిపోయారు. బెనారస్, అలీగఢ్ విశ్వ విద్యాలయాల నుంచి ఆర్థిక శాస్త్రంలో పట్టా అందుకున్న జయశంకర్ ఉస్మానియా విశ్వ విద్యాలయంలో పీహెచ్ డీ చేశారు. 1975 నుంచి 1979 వరకు వరంగల్ లోని సీకేఎం కళాశాల ప్రిన్సిపాల్ గా పనిచేశారు. 1979 నుంచి 1981 వరకు కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ గా, 1982 నుంచి 1991 వరకు సీఫెల్ రిజిస్ట్రార్ 1991 నుంచి 1994 వరకు ఆదే యూనివర్శిటీకి ఉప కులపతిగా పని చేశారు. 1969 తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. 1952 లో జయశంకర్ నాన్ ముల్కీ ఉద్యమంలో, సాంబార్, ఇడ్లీ గోబ్యాక్ ఉద్యమంలో పాల్గొన్నారు. తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల విలీనాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థి నాయకునిగా 1954 లో ఫజల్ అలీ కమిషన్ కు నివేదిక ఇచ్చారు. కె.సి.ఆర్ కు సలహాదారుగా, మార్గదర్శిగా తోడ్పాటు అందించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై ఆయన పుస్తకాలు రాశారు. తెలంగాణ లోనే కాకుండా, దేశంలోని ఇతర ప్రాంతాల్లో, విదేశాల్లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకత గురించి ప్రసంగాలు చేశారు. జయశంకర్ తన ఆ ఆస్తిని, జీవితాన్ని తెలంగాణ కోసం అంకితం చేశారు. "అబ్ తో ఏక్ హీ ఖ్వాయిష్ హై, వో తెలంగాణ దేఖ్నా ఔర్ మర్ధనా" (ఇప్పుడైతే నాకు ఒకే కోరిక మిగిలింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కళ్ళారా చూడాలి. తర్వాత మరణించాలి అని అనేవారు. తెలంగాణ ఉద్యమాన్ని గల్లీ నుంచి ఢిల్లీదాకా, ఢిల్లీ నుంచి అమెరికా దాకా విదేశాల్లో సైతం వ్యాప్తి చేయడంలో ఆయన పాత్ర మరవ లేనిది. ఆచార్య జయశంకర్ విద్యార్థి దశ నుంచే తెలంగాణకు జరుగుతోన్న అన్యాయాల పట్ల, అసమానతల పట్ల తీవ్రంగా పోరాటం చేశారు. 1952 నాన్ ముల్కీ, ఉద్యమం లోకి ఉరికి ఆనాటి నుంచి సమరశీల పాత్రను పోషించాడు. ఎవరూ మాట్లాడటానికి సాహసించని కాలంలోనే 1954 విశాలాంధ్ర ప్రతిపాదనను ఎండగట్టిన ధీశాలి జయశంకర్. విశాలాంధ్ర ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ మొదటి ఎస్సార్సీ కమిషన్ ముందు హాజరై తెలంగాణ వాణిని బలంగా వినిపించిన అపర మేధావి కొత్తపల్లి జయశంకర్. అధ్యాపకునిగా, పరిశోధకుడిగా ఆయన ఏం చేసినా తెలంగాణ కోణంలోనే నిత్యం ఆలోచించి, ఆచరించిన మహనీయులు. తెలంగాణ డిమాండ్ ను 1969 నుంచి నిశితంగా అధ్యయనం చేస్తూ, విశ్లేషిస్తూ ప్రతీరోజూ రచనలు చేసిన మేధావి ఆయన. తెలంగాణ లోని ప్రతీపల్లె ఆయన మాటతో పోరాట గళాన్ని అందుకున్నది. ఆయన తిరగని ప్రాంతం లేదు. తెలంగాణ విషయంలో ఆయన చెప్పని సత్యం లేదు. జాతీయ, అంతర్జాతీయ వేదికల మీద , విశ్వవిద్యాలయాల పరిశోధనా సంస్థల సభలో, సమావేశాల్లో తెలంగాణ రణన్నినాదాన్ని వినిపించిన పోరాట యోధులు. "మా వనరులు మాకున్నాయి. మా వనరులపై మాకు అధికారం కావాలి. యాచక దశ నుంచి శాసక దశకు తెలంగాణ రావాలి! మా తెలంగాణ మాగ్గావాలి..!! యాభై ఏళ్లుగా ఇదే ఆకాంక్ష.. ఇదే శ్వాస.. ఇదే లక్ష్యం... ఇదే జీవితం.. ఇందులోనే మరణం!" అని ఉద్యమాన్ని శ్వాసించిన మహోపాధ్యాయుడు ప్రొఫెసర్ కొత్త పల్లి జయశంకర్, రెండేళ్లు గొంతు క్యాన్సర్ తో బాధపడ్డారు. మీరు చేయాల్సింది మీరు చేశారు. ఈ సమయంలో నేను ఇక్కడ ఇక ఉండలేను. నేను వరంగల్ కు పోతాను. నన్ను పంపండి' అంటూ ఆయన పుట్టిన గడ్డమీద మమకారంతో వరంగల్ వచ్చారు. ఇంట్లోనే వైద్యులు ఆయనకు అన్నిరకాల వైద్యసేవలు అందించారు. 2011 జూన్ 21న తెల్లవారు జాము నుంచి ఆయన పల్స్ రేట్ పడిపోవడంతో ఆక్సిజన్ అందించారు. చివరకు అదేరోజు ఉదయం 11.30 నిమిషాలకు తుదిశ్వాస విడిచారు. అధ్యాపకుడిగా ఆయన ఎంతో మందికి మార్గనిర్దేశం చేశారు. వృత్తిపట్ల నిబద్ధతను, తెలంగాణ ఉద్యమం పట్ల చిత్తశుద్ధిని వారిలో నూరిపోశారు. ఎమర్జెన్సీ కాలంలో ఆయన సీకేఎం కళాశాలకు ప్రిన్సిపల్ గా పనిచేశారు. సీకేఎం కళాశాల అంటేనే, జిల్లాలో "విప్లవ విద్యార్థి ఉద్యమానికి" కేంద్రంగా అప్పట్లో పేరుండేంది. విప్లవకవి వరవరరావు లాంటి వాళ్లు ఆ కాలేజీలో అధ్యాపకులుగా వ్యవహరించారు. ఎమర్జెన్సీ గడ్డురోజుల్లో ఆయన కళాశాలను నడిపి, ఎంతో మంది విద్యార్థుల్ని, అధ్యాపకుల్ని ఆయన నిర్బంధం నుంచి కాపాడారు. ఆయన అధ్యాపకుడిగా హన్మకొండలోని మల్టీపర్పస్ స్కూల్లో మొదట తెలుగు బోధించారు. ఒక అధ్యాపకున్ని విద్యార్థులు గుర్తు పెట్టుకోవడం సర్వసాధారణమే కానీ, ఒక అధ్యాపకుడే తన విద్యార్థుల్ని గుర్తుపెట్టుకొని, పేరు పెట్టి పిలవడం, ఒక్క జయశంకర్ సార్ కు సాధ్యం అంటూ ఆయనకు తనకు 35 ఏళ్ల అనుబంధం ఉందని, ప్రముఖ సాహితివేత్త రామశాస్త్రి చెప్పేవారు. జయశంకర్ విద్యార్థుల్లో అనేక మంది దేశ విదేశాల్లో ప్రస్తుతం ప్రముఖ స్థానంలో ఉన్నారు. వీరిలో కేయూ మాజీ ప్రొఫెసర్ ఎన్. లింగమూర్తి, ప్రొఫెసర్ కూరపాటి వెంకట నారాయణ, ప్రొఫెసర్ కే. సీతా రామారావు తదితరులు అనేక మందికి ఆదర్శ గురువు జయశంకర్.

# ప్రకృతి సమస్తం సంగీత సమ్మేళనం



సుప్రసిద్ధమైన చతుషష్టి కళలలో ఒకటి సంగీతం. శబ్దాన్ని కాలంతో మేళవించి వినసొంపుగా మార్చే విలక్షణమైన ప్రక్రియ. సంగీతం విశ్వమంతా వ్యాపించి ఉంది. ప్రకృతిలో సంగీతం మిళితమై జీవన గమనంలో భాగమై పోయింది. సంగీతం మదిమదినీ పులకరింప జేస్తుంది. నరనరాల్లో రక్తాన్ని ఉరకలెత్తిస్తుంది. రాళ్లు రప్పలు, పశుపక్ష్యాదులు సైతం సంగీతానికి ఆనందపరవశం కావాల్సిందే. అంతటి శక్తి సంగీతానికుంది. విశ్వజనీనంగా మనసును రంజింపజేయగల మహత్తరమైన శక్తి సంగీతానిది. సంగీతం ప్రాముఖ్యతను చాటి చెప్పటానికి 1982లో ప్రారంభించ బడిందే 'ప్రపంచ సంగీత దినోత్సవం'. ప్రతి సంవత్సరం జూన్ 21న దీనిని జరుపుకోవటం ఆనవాయితీ. శిశుర్వేత్తి పశుర్వేత్తి వేత్తిగాన రసఃఫణిః' అంటూ సంగీతం గొప్పదనాన్ని పెద్దలు చెబుతారు. ఆది ప్రణవ నాదమైన "ఓం"కారం నుండి ఉద్భవించినది సంగీతం. సంగీతం ఎప్పుడు, ఎలా ఏర్పడిందో చెప్పటం కష్టం. అయితే, ఇంద్రుడు, బ్రహ్మను ఒక కళను సృష్టించమని అడగగా, బ్రహ్మ సామవేదం నుంచి పరమ శివుని సన్నిధానంలో సంగీతాన్ని సృష్టించాడని అంటారు. బ్రహ్మ ఈ సంగీతాన్ని భరతునికి నేర్పగా ఆయన భూలోకంలో సంగీతాన్ని ప్రాచుర్యంలోకి తెచ్చాడని చెపుతారు. పూర్వ మానవులు తమ చుట్టూ ఉన్న ప్రకృతి నుంచి అనేక స్వరాలను కను గొన్నారు. నెమలి కూతలోను, ఏనుగు ఘీంకారం లోనూ, కోకిల కూతలోను, గుర్రం సంకిలింపు లోనూ, ఎద్దులు వేసే రంకెల్లోనూ ఇలా అనేక జంతువుల ధ్వనుల నుంచి స్వరాలను ఏర్పరిచారు. ఈ ఆధునిక కాలంలో మనకు తెలిసిన స్వరాలు ఏడు. ఈ సప్తస్వరాలను నేడు పిలిచినట్టు షడ్జమం (నెమలి), రిషభం (వృషభ ధ్వని), గాంధారం (మేక), మధ్యమం (క్రౌంచము), పంచమం (కోకిల), దైవతం (గుర్రం) మరియు నిషాదం (గజము) అని పిలిచే వారు కాదు. పూర్వం వీటిని కృష్ణ, ప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్థ, మద్ర, అతిస్వర్య అని పిలిచేవారు. ఇప్పటి స్వరాలతో పోలిస్తే, ఈ స్వరాలు 'మగరసనిదప' అనే స్వరాలన్నమాట. ఇవే క్రమేణా రూపాంతరాలు చెందుతూ, నేటి స్వరాల క్రమం 'సరిగమపదని' గా రూపు దాల్చాయి. సంగీతం మానసికోల్లాసానికే గాక, పరమాత్మను చేరుకునేందుకు ఉపయోగపడే సాధనం. "మనఃస్థితిని నియంత్రిం చడానికి సంగీతం ఒక గొప్ప మార్గం". సంగీత ఆస్వాదన జీవితాన్ని ఉత్తమంగా చేస్తుంది . సంగీత సాధన ద్వారా మేధస్సు, ఏకాగ్రత, సహనం పెరుగుతుంది. చుట్టూ ఉన్న జీవ జంతు జాలాలు పాడే పాటలకు ప్రేరణ పొంది, వాటిని అనుకరిస్తూ పాటలు పాడడం మొదలు పెట్టాడని చెబుతారు. ఇప్పుడు మనుషులు పాడే పలు రాగాలకు జంతువుల కలగానాలే ప్రేరణాలని అంతా అంగీకరించే అంశం. హంసధ్వని, చక్రవాక, కోకిలధ్వని, గరుడధ్వని, హంసనంది, రిషభప్రియ, గోప్రియ, భైరవ తదితర రాగాలే ఇందుకు సాక్ష్యం. మానవుని శ్రమైక జీవనంలో, పని నుండే పాట పుట్టిందని చెబుతారు. రాయితో రాయిని కొట్టినప్పుడు 'ఠక... ఠక', రాయి నీటిలో పడ్డప్పటి 'బుడుంగ్', ప్రకృతిలోని సెలయేటి గలగలలు, చెట్ల ఆకుల గరగరలు, నీలాకాశంలో రివ్వున ఎగిరిపోయే పక్షుల కిలకిలా రావాలు, పాపాయి నోటి 'ఉంగ్వా ఉంగ్వా' ల తొలి రాగాల్లో సంగీతాన్ని గమనించారు ప్రాచీనులైన రాతి యుగపు మన పూర్వజులు. సంగీతానికి రాళ్లను కరిగించే శక్తి వుంది, మేఘాలు వర్షిస్తాయి. ఆవులు పాలిస్తాయి. చెట్లు పుష్పిస్తాయి. సంగీతానికి ఉన్న శక్తి గురించి సామవేదం చెబుతుంది. ధ్వనితరంగాలు నాడీ వ్యవస్థమీద ఎలా పనిచేస్తుందో స్వరశాస్త్రం వివరిస్తుంది. స్వరాలూ, శ్లోకాలూ, రాగాలూ, మంత్రాలూ మనస్సుమీదే కాక, శరీరంమీద పనిచేస్తాయి అని సంగీత శాస్త్రం చెబుతుంది. అందుకే సామాన్యుడి మొదలు మహారాజుల వరకు అందరికీ బంధువు సంగీతం. "గీతం వాద్యం తథా నృత్యం త్రయం సంగీతముచ్చతే", గీతము, వాద్యము, నృత్యము అను నీ మూడింటి చేరిక సంగీతమని పిలవ పడుతుందని, మరియు రాగము, స్వరము, తాళము అను నీ మూడింటి చేరికయు సంగీతమని సంగీత రత్నాకరంలో చెప్పపడింది. సంగీత ప్రభావంలో హిందూస్తానీ వాగ్గేయకారులు తాన్‌సేన్ మేఘమాల లహరి రాగంలో వర్షాలు కూడా రప్పించాడని, రాళ్ళను కరిగించాడని చెబుతారు. సంగీత సరస్వతిని ఆరాధించి జీవన్ముక్తి సాధించవచ్చునని, మన వాగ్గేయకారులు, నాదజ్ఞానులు చెబుతారు. త్యాగయ్య, రామదాసు, చైతన్యుడు, అన్నమయ్య మొదలైన సంకీర్తనాచార్యులు సంగీతం ద్వారా భగవంతునిలో తాదాత్మ్యం చెంది ముక్తి సాధించవచ్చునని ప్రబోధించారు. రాతియుగం నుంచి కంప్యూటర్ యుగందాకా సంగీతం స్వేచ్ఛగా రాజ్యమేలుతోంది. మన దేశంలో దాదాపు ఉత్తరాదిలో వ్యాపించి ఉన్నది 'హిందూస్తానీ సంగీతం' దక్షిణాదిలో ఉన్న సంగీతం. అందాలన్నీ 'కర్ణాటక సంగీతం బాపతే.నానా విధ పుష్ప ఫల జాతుల అందమైన చిక్కటడవి అనుకుంటే లలిత సంగీతం పరిమళాల పూల మొక్కలున్న చిరు ఉద్యానవనం. శాస్త్రీయ సంగీతం ఎగిసిపడే అలల మహాసముద్రము అయితే, లలిత సంగీతం మనసును పలకరించే, ఆహ్లాద పరిచే తామర కొలను. శాస్త్రీయ సంగీతంలో 'రాగం' విస్తృతంగా, సంపూర్ణంగా దర్శనమిస్తుంది. లలిత సంగీతంలో రాగంలోని ఒక భాగం సొగసైన భంగిమతో శ్రావ్యమైన నాద లహరులను సృష్టిస్తుంది. అన్నింటిలోనూ ఉంది 'శృతి' - 'లయ'!! ఆత్మ పల్లవించే పడవలా, వెచ్చని పాటలతో, వెండి అలలపై నిద్రిస్తున్న రాజహంసలా అలనాటి సినిమా సంగీతం నుండి కాలానికి అనుగుణ మార్పులతో, నేటి యువతకు అనుకూల మవుతున్న గల్లీ గల్లీలో దద్దరిల్లుతున్న సంగీతం రాజ్యమేలుతున్నది. సంగీతమంటే కేవలం ఏదో ఒక పాటో, వాయిద్యమో కాదు. ఈ ప్రకృతి మొత్తం సంగీత సమ్మేళనంగానే కనిపిస్తుంది. చల్లగా వీచే గాలిలో సంగీతం వినిపిస్తుంది.

# ఆహార కల్తీతో అనారోగ్యం.....!




కల్తీ ఆహారాలతో ప్రజారోగ్యం దెబ్బ తింటోంది. కల్తీ ఆహారం వల్ల దీర్ఘకాలంలో మధుమేహం, అధిక రక్తపోటు వంటి అనారోగ్య సమస్యలు చుట్టుముడతాయి. జీర్ణకోశ సమస్యలు, క్యాన్సర్ వంటి ప్రమాదకర జబ్బులకు దారితీస్తుంది. రోడ్డు పక్కన ఆహారాలు సాధ్యమైనంత వరకూ తినకపోవడమే మంచిది. దేశంలో రోజు రోజుకూ ఆహార కల్తీ ఎక్కువ అయిపోతుంది. ఏది కొనాలన్నా తినాలన్నా భయపడే రోజులు వచ్చాయి. తమ వ్యాపారం పెంచుకునేందుకు ప్రజల ఆరోగ్యాలతో ఆడుకుంటున్నారు. దీంతో వారి వ్యాపారమే కాదు, ఆస్పత్రులు కూడా నిండిపోతున్నాయి. టీ, కాఫీ, పాలు, పిండి, నూనెలు, మాంసం, కంది పప్పు, మిరియాలు, జీలకర్ర, బియ్యం ఇలా నిత్యం వినియోగించుకునే అన్ని పదార్థాలూ కాదేదీ కల్తీకి అనర్హం అన్నట్టుంది పరిస్థితి. కాసుల కక్కుర్తితో కొందరు వ్యాపారులు సరుకులు కల్తీ చేస్తుండడం, వినియోగదారుల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బ తీస్తోంది. నకిలీ వస్తువులను నియంత్రించాల్సిన విభాగాలను బలోపేతం చేయడంలో ప్రభుత్వం విఫలమవుతోంది. ఆహార పదార్థాలపై పన్నుల రూపంలో వసూలు చేస్తున్న మొత్తంలో నామమాత్రపు సొమ్మునైనా కల్తీ నియంత్రణ, నిరోధానికి ఖర్చు పెట్టడం లేదన్న ఆరోపణలున్నాయి. నకిలీ సరకులపై న్యాయస్థానాలు స్వయంగా కేసుల్ని స్వీకరించి, మొట్టికాయలు వేసినా, అధికార యంత్రాంగం మందగమనం వీడలేదు. కల్తీ వస్తువులను విక్రయించే వారిపై దాడులు తూతూ మంత్రమే ఆపుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో వినియోగదారులు కూడా కల్తీ ఆహార వస్తువులేవో, అసలువేవో తెలుసుకోవడం అవసరం. ఇందుకు 'భారతీయ ఆహార పరిరక్షణ, నాణ్యత ప్రమాణాల సంస్థ' కొన్ని చిట్కాలు సూచిస్తోంది. త్వరగా కల్తీని గుర్తించే పరీక్ష (డి.ఎ.ఆర్.టి) పేరున వీటిని కరదీపికలో పొందుపరిచింది. ఈ మధ్యకాలంలో చికెన్ లాలిపాప్, పకోడీలో చికెన్ వేస్ట్ (కాళ్ళు, స్కిన్, పేగులు) కలపడం సాధారణం. హైవే దాబాలో మాంసంలో కుళ్ళినవి పెడుతున్నారని, చికెన్ బిర్యానీ బదులు కుక్క బిర్యానీ పెడుతున్నారని.. చాలా వార్తలు చదువుతూనే ఉన్నాం. ఒక్క మాంసమే కాదు బయట చేసే ఫాస్ట్ ఫుడ్స్ అన్నింటిలో ఆహార కల్తీ ఉంటుంది. అన్నీ కూడా ఆహారంలో కల్తీ అవుతూనే ఉంటున్నాయి. పరిమితికి మించి రంగులు వాడకం ఎక్కువగా ఉంటున్నది. రైల్వే స్టేషన్, బస్ స్టేషన్ కాఫీ, టీ స్టాళ్లలో సింథటిక్ పాలు వినియోగం ఎక్కువగా ఉంటున్నది. ఇక ఫాస్ట్ ఫుడ్, టిఫిన్ సెంటర్లలో కల్తీ నూనెలు ఎక్కువగా వినియోగిస్తున్నారు.

# కువైట్ వెళ్లేందుకు కేరళ మంత్రికి అనుమతి నిరాకరణ సమాఖ్య స్ఫూర్తికే విరుద్ధం..!



**తిరువనంతపురం :** మంగాఫిల్ అగ్ని ప్రమాదం నేపథ్యంలో కువైట్ వెళ్లేందుకు ఆరోగ్యమంత్రి వీణా జార్జికి రాజకీయ అనుమతి నిరాకరించిన కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ప్రధానికి లేఖ రాశారు. జూన్12న కువైట్‌లోని మంగాఫ్‌లో సంభవించిన ఘోర అగ్ని ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయినవారిలో సగం మంది కేరళీయులేనని, అందుకే రాష్ట్ర ఆరోగ్యమంత్రి వీణాజార్జినికి అక్కడికి పంపాలని కేరళ మంత్రివర్గం నిర్ణయించిందని ముఖ్యమంత్రి ఆ లేఖలో గుర్తు చేశారు. అక్కడికి వెళ్లిన కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి, ఇతర అధికారులు, భారత రాయబార కార్యాలయానికి సంబంధించిన క్యాకలాపాలను సమన్వయం చేయడానికి కేరళ ఆరోగ్యమంత్రి అక్కడ ఉంటే ఎంతగానో ఉపయోగపడేవారన్నారు. బాధితుల కుటుంబ సభ్యులకు మనో స్థైర్యాన్ని ఇచ్చేందుకు ఇది ఎంతగానో తోడ్పడేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున బాధ్యతలు నిర్వర్తించడానికి మంత్రిని కువైట్ వెళ్లకుండా అడ్డుకోవడం అత్యంత శోచనీయమని అన్నారు. 2023 ఫిబ్రవరి28 నాటి కేబినెట్ సెక్రటేరియట్ ఆఫీస్ మెమోరాండం ప్రకారం రాజకీయ అనుమతి కోసం దరఖాస్తు చేసుకున్నా అడ్డుకోవడం, ,కేరళ మంత్రివర్గ నిర్ణాయాన్ని సైతం కేంద్రం బేఖాతరు చేయడం సమాఖ్య స్ఫూర్తిని మంటగలిపేదిగా ఉందన్నారు. విపత్తుల సమయంలో బాధితులను ఆదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఐక్యంగా కృషి చేయాలి. ఇలాంటి సందర్భంలో రాజకీయ అనుమతి ఇవ్వడానికి ఎలాంటి రాజకీయ, రాజకీయేతర అడ్డంకులు ఉండరాదని ఆయన ఆ లేఖలో పేర్కొన్నారు. ఆరోగ్యకరమైన సహకార సమాఖ్య వ్యవస్థకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య పరస్పర గౌరవం, విశ్వాసం అవసరమని ఆయన ఆ లేఖలో తెలిపారు.

## కెనడా పార్లమెంట్‌లో నిజ్జర్‌కు నివాళి.. గట్టి కౌంటర్ ఇచ్చిన భారత్



కెనడా పార్లమెంట్ మంగళవారం హౌస్ ఆఫ్ కామన్స్‌లో ఖలిస్తానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జార్ మరణించి ఏడాది పూర్తయిన సందర్భంగా కొద్దిసేపు మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఇప్పటికే భారత్-కెనడా మధ్య సంబంధాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. ఇలాంటి తరుణంలో కెనడా మరోసారి కవ్వింపు చర్యలకు పాల్పడింది. అయితే దీనికి భారత్ కూడా గట్టిగానే బదులిచ్చింది. సోషల్ మీడియా ఎక్స్‌లో వాంకోవర్‌లోని భారత రాయబార కార్యాలయం, 1985లో ఎయిర్ ఇండియా కనిష్క విమానంపై ఖలిస్తానీ బాంబు దాడిలో మరణించిన 329 మంది వ్యక్తులకు నివాళలర్పిస్తున్నట్లు పోస్ట్ చేసింది. అలాగే, ఉగ్రవాద ముప్పును ఎదుర్కోవడంలో భారతదేశం ముందంజలో ఉంది, ఈ ప్రపంచ ముప్పును పరిష్కరించడానికి అన్ని దేశాలతో కలిసి పనిచేస్తుంది. ఎయిర్ ఇండియా కనిష్క విమానంపై దాడికి 23 జూన్ 2024 నాటికి 39 ఏళ్లు పూర్తయ్యాయి, ఇందులో 86 మంది చిన్నారులతో సహ ఇతర అమాయకులు తమ ప్రాణాలను కోల్పోయారు, పౌర విమానయాన చరిత్రలో ఇది అత్యంత ఘోరమైన ఉగ్రవాద పిరికిపంద చర్య అని పేర్కొంది. గత ఏడాది జూన్ 18న బ్రిటిష్ కొలంబియాలోని గురుద్వారా వెలుపల కెనడాలోని సర్రేలో జరిగిన కాల్పుల్లో హర్దీప్ సింగ్ చీఫ్ నిజ్జర్ మరణించాడు. ఇదిలా ఉంటే భారత్ విడుదల చేసిన 40 మంది తీవ్రవాదుల జాబితాలో హర్దీప్ సింగ్ నిజ్జర్ పేరు కూడా ఉండటం గమనార్హం. నిజ్జర్ హత్యతో భారత్‌కు సంబంధం ఉందని కెనడా ఆరోపణలు చేయడంతో రెండు దేశాల మధ్య దౌత్య సంబంధాలు క్షీణించాయి.

## ఫాసిజాన్ని అడ్డుకోవడమే లక్ష్యంగా ఫ్రాన్స్‌లో కొత్త పాపులర్ ఫ్రంట్...!

పారిస్ : ఫాసిజాన్ని అడ్డుకోవడమే తమ లక్ష్యమని వామపక్షాలు, ప్రజాతంత్ర శక్తులతో కూడిన పాపులర్ ఫ్రంట్ తెలిపింది. ఫ్రెంచ్ కమ్యూనిస్ట్ పార్టీ జాతీయ కార్యదర్శి ఫాబియన్ రౌసెల్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ, యూరోపియన్ యూనియన్ ఎన్నికల్లో విజయం సాధించిన మితవాద పార్టీలు, జాతీయ పార్లమెంటు ఎన్నికల్లోనూ రిపీట్ చేయాలని చూస్తున్నాయని, వారి ఆటలు సాగనివ్వమని చెప్పారు..గత వారం జరిగిన ఇయు పార్లమెంటరీ ఎన్నికల్లో అతిపెద్ద ఫ్రెంచ్ శక్తిగా రాస్సెంబ్లెమెంట్ నేషనల్ (నేషనల్ ర్యాలీ) పార్టీ అవతరించింది. అనేక నయా-ఫాసిస్ట్ పార్టీల మాదిరిగానే, నేషనల్ ర్యాలీ కూడా పెట్టుబడిదారీ పాలకవర్గప్రతినిధిగానే వ్యవహరిస్తోంది. నయా ఉదారవాద విధానాలను జోరుగా అమలు చేస్తోంది. 2022లో జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో రెండవ స్థానంలో నిలిచిన లీ పెన్, ఈసారి పార్లమెంటరీ ఎన్నికలో విజయం సాధించవచ్చన్న ప్రచారం జరుగుతోంది. జాతీయ ర్యాలీ దూకుడుకు అడ్డుకట్ట వేయకపోతే




దేశం ఫాసిస్టుల చేతుల్లోకి పోయే ప్రమాదముందని ఫ్రెంచ్‌కమ్యూనిస్ట్ పార్టీ పేర్కొంది. ఇది స్వల్పకాలిక ఎన్నికల పొత్తు కాదు, శాశ్వత కూటమిగా రూపొందుతుందని నాలుగు పార్టీల నాయకులు ఉద్ఘాటించారు. ట్రేడ్ యూనియన్‌లు, ప్రజా సంఘాలు, పర్యావరణ సంఘాలు , ఇతర పౌర సంఘాలు ఇప్పుడు న్యూ పాపులర్ ఫ్రంట్‌కి మద్దతుగా ర్యాలీల్లో పాల్గొంటున్నాయి%

## రష్యా, ఉ. కొరియా మధ్య వ్యూహాత్మక భాగస్వామ్య ఒప్పందం



**సియోల్ :** అమెరికాకు వ్యతిరేకంగా తన దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకునే హక్కు ఉత్తర కొరియాకు ఉందని రష్యా అధ్యక్షుడు వ్లదిమిర్ పుతిన్ చెప్పారు. విదేశీ దాడులను, దురాక్రమణను తిప్పికొట్టడంలో రష్యా, ఉత్తర కొరియా పరస్పరం సహకరించుకోవాలని నిర్ణయించాయి. ఇందుకు సంబంధించిన సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్య ఒప్పందంపై పుతిన్, కిమ్‌జోంగ్ ఉన్ బుధవారం సంతకాలు చేశారు. ప్రచ్ఛన్న యుద్ధం ముగిసిన తర్వాత ఇరు దేశాల మధ్య బలమైన బంధంగా ఈ ఒప్పందాన్ని పరిగణిస్తున్నారు. తమ సంబంధాల్లో ఇదొక మైలురాయిగా ఇరువురు నేతలు భావిస్తున్నారు. భద్రత, వాణిజ్యం, పెట్టుబడులు, సాంస్కృతిక, మానవతా సంబంధాలకు సంబంధించిన అంశాలన్నీ ఈ ఒప్పందం పరిధిలోకి వస్తాయి. 24 సంవత్సరాల తరువాత మొదటిసారిగా పుతిన్ ఉత్తర కొరియాలో పర్యటించిన నేపథ్యంలో ఈ ఒప్పందం వెలువడింది. ఉక్రెయిన్‌లో రష్యా యుద్ధానికి పూర్తిగా మద్దతునిస్తామని కిమ్ ప్రకటించారు. ఇది చాలా బలమైన ఒప్పందంగా ఆయన వ్యాఖ్యానించారు.

## 'హజ్' మరణాల్లో ఎంతమంది భారతీయులున్నారంటే...?



సౌదీలోని హజ్ యాత్రలో వేడి గాలుల కారణంగా ఈ ఏడాది ఇప్పటి వరకు 645 మంది హజ్ యాత్రికులు మరణించిన విషయం తెలిసిందే. అయితే ఇందులో సుమారు 90 మంది భారతీయులు ఉన్నట్టు సన్నిహిత వర్గాలు తెలిపాయి.అత్యధిక మరణాలు వడదెబ్బ వల్లే సంభవించినట్టు సమాచారం. మరోవైపు ఈ ఏడాది హజ్ యాత్రలో 68 మంది ఇండియన్స్ మరణించారని అరబ్ దౌత్యవేత్త ధృవీకరించినట్టు పలు కథనాలు వెలువడ్డాయి. ఈ ఏడాది ప్రపంచవ్యాప్తంగా 1.8 మిలియన్ల మంది ప్రజలు ఈ యాత్రను సందర్శించారు. ఉష్ణోగ్రతలు 50 డిగ్రీల సెల్సియస్ దాటడంతో యాత్రికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ క్రమంలోనే అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. కాగా, తీర్థయాత్ర ప్రాంతంలో ఉష్ణోగ్రతలు దశాబ్దానికి 0.4 డిగ్రీల సెల్సియస్ చొప్పున పెరుగుతున్నాయి. 2023లో హజ్ యాత్ర సమయంలో 200 మందికి పైగా యాత్రికులు మరణించారు. అప్పుడు ఉష్ణోగ్రతలు 48 డిగ్రీల సెల్సియస్ ఉండటంతో 2,000 మంది తీవ్ర ఒత్తిడికి గురయ్యారు.

## ఇటలీలో దారుణ ఘటన...!



ఇటలీలో అత్యంత అమానవీయ ఘటన వెలుగు చూసింది. పొలంలో పని చేస్తుండగా ఓ భారతీయ కార్మికుడి చేయి ప్రమాదవ శాత్తు మిషన్‌లో పడి తెగిపోయింది. అయితే ఆయనను ఆస్పత్రికి తీసుకెళ్లకుండా పొలం యజమాని రోడ్డుపైనే విడిచి పెట్టి వెళ్లాడు. అనంతరం అతని భార్య ఆస్పత్రికి తరలించగా..పరిస్థితి విషమించి మరణించాడు. వివరాల్లో కెళ్తే..దక్షిణ రోమ్‌లోని లాటినా అనే గ్రామీణ ప్రాంతంలో సత్నామ్ సింగ్(31) అనే భారతీయ కార్మికుడు పొలాల్లో పనిచేస్తూ జీవనం కొనసాగించే వాడు. అయితే ఇటీవల ఆయన ఓ పొలంలో గడ్డి కోస్తుండగా.. ప్రమాదవ శాత్తు ఓ యంత్రం తగిలి చేయి తెగిపోయింది. తీవ్ర గాయాలపాలై కొట్టుమిట్టాడుతున్న ఆయనను ఆస్పత్రికి తీసుకెళ్లకుండా అతని యజమాని సత్నామ్ నివాసముండే ఇంటి ఎదుట రోడ్డుపై విడిచిపెట్టి వెళ్లాడు. ఈ క్రమంలోనే సత్నాం భార్య, స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న వారు వెంటనే సత్నాంను చికిత్స నిమిత్తం రోమ్‌లోని ఓ ఆస్పత్రికి తరలించారు. దీంతో పరిస్థితి విషమించి బుధవారం మృతి చెందాడు. ఈ ఘటనపై దేశ వ్యాప్తంగా ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రమాదం తర్వాత సత్నాం చెత్తకుప్పలా విసిరివేయబడ్డాడని ఇటలీ ట్రేడ్ యూనియన్ పేర్కొంది. ఇదొక భయానక సినిమాను తలపించిందని తెలిపింది. దీనిపై ఇటలీ కార్మిక మంత్రి మెరీనా కాల్డెరోన్ కూడా స్పందించారు. అక్కడి పార్లమెంటులో అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చాడు. ఇదొక అనాగరిక చర్య అని అభివర్ణించారు. ఈ ఘటనపై అధికారులు విచారణ జరుపుతున్నారని, బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## గాంధీ, అంబేద్కర్ విగ్రహాలను యథాస్థానంలో ఉంచండి...!



**న్యూఢిల్లీ :** పార్లమెంట్ ప్రాంగణం నుంచి తొలగించిన మహాత్మా గాంధీ, బిఆర్ అంబేద్కర్, ఇతర నాయకుల విగ్రహాలను తిరిగి యథాస్థానంలో ఉంచాలని లోక్‌సభ స్పీకర్, రాజ్యసభ చైర్మన్‌లకు కాంగ్రెస్ అధ్యక్షులు మల్లిఖార్జునఖర్గే బుధవారం వేర్వేరుగా లేఖలు రాసారు. ప్రముఖ జాతీయ నాయకుల విగ్రహాలను ఎలాంటి సంప్రదింపులు లేకుండా మోడీ ప్రభుత్వం 'నిరంకుశం'గా ఒక మూలకు నెట్టివేసిందని లేఖలో ఖర్గే విమర్శించారు. ఇది ప్రజాస్వామ్య ప్రాథమిక స్ఫూర్తిని ఉల్లంఘించడమేనని అన్నారు. 'ఎలాంటి సంప్రదింపులు లేకుండానే ఈ విగ్రహాలను యథేచ్ఛగా తొలగించడం మన ప్రజాస్వామ్య ప్రాథమిక స్ఫూర్తికి విఘాతం కలిగిస్తుందని నేను కచ్చితంగా చెబుతున్నాను. ఇప్పటి వరకూ మహాత్మాగాంధీ, డాక్టర్ అంబేద్కర్, ఇతర జాతీయ నాయకుల విగ్రహాలు ప్రాధాన్యత కలిగిన స్థానాల్లో ఉన్నాయని ఎలాంటి ఆలోచన, పరిశీలన లేకుండానే చెప్పవచ్చు. పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్ వ్యాప్తంగా ఉంచిన ప్రతి విగ్రహం, దానిని ఉంచిన స్థానం అపారమైన విలువ, ప్రాముఖ్యత కలిగి ఉన్నాయి' అని స్పీకర్‌కు, చైర్మన్‌కు పంపిన లేఖల్లో ఖర్గే పేర్కొన్నారు. పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్‌లో జాతీయ నాయకులు, ఎంపీల చిత్రపటాలు, విగ్రహాలు ఏర్పాటు చేయడానికి ఒక ప్రత్యేక కమిటీ ఉన్న విషయాన్ని కాంగ్రెస్ అధ్యక్షులు, రాజ్యసభలో ప్రతిపక్ష నేత అయిన ఖర్గే ఈ లేఖలో గుర్తు చేశారు. అయితే ఈ కమిటీని 2019 నుంచి ఏర్పాటు చేయలేదని ఖర్గే విమర్శించారు.

## బడిబాట మొక్కుబడి కాకూడదు...!

ప్రభుత్వ బడుల్లో బడిబాట మొదలైంది. అయితే, బడిలో ప్రవేశాలు ప్రారంభమయ్యయనే బ్యానర్లతో ఉపాధ్యాయుల ఫొటోలు, కరపత్రాల పంపిణీ ఎప్పటి లాగే మొక్కుబడిగా కొనసాగుతున్నది. బడిబాటలో రోజు వారీ షెడ్యూల్ పేర్కొన్న ఆర్భాటాలకు బదులుగా సర్కార్ బడుల పనితీరుపై సమాజంలో వాస్తవాలను ప్రచారం చేయాలి. గత దశాబ్ద కాలంగా బడిబాట కార్యక్రమం సంబంధించి ఉత్తర్వులలో కార్యక్రమాలు ఎలా వున్నాయో.. ఏమున్నాయో ఈ విద్యా సంవత్సరం కూడా ఏమాత్రం మార్పు లేకుండానే రాష్ట్ర స్థాయి అధికారులు తేదీలు, సంవత్సరాలు మార్చి ఈ యేడు ఉత్తర్వులుగా జారీ చేశారు. ప్రైవేటు బడులు, వివిధ కులాల పేరిట ఏర్పాటైన గురుకులాల్లో చేరిన పిల్లలు పోగా మిగిలే పేద కుటుంబాల పిల్లల కోసమే మనం బడి బాట అన్నట్టుగా మారుతున్నది. రాష్ట్రంలో మూతబడిన ఆరు వేల ప్రభుత్వ పాఠశాలలు తెరిపిస్తామని, విద్యార్థుల సంఖ్యను పెంచుతామని, అన్ని పాఠశాలలకు మౌలిక సదుపాయాల ఏర్పాటు జూన్ 10 లోపు పూర్తి చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించింది. సర్కార్ బడికి సమాజానికి గల సంబంధాన్ని వేరుచేసి, ఆ బడి తీరుపై సమాజంలో విషపు భావజాలాన్ని నింపటానికి.. తద్వారా సమాజంలో అన్ని వర్గాల ప్రజలకు ఈ బడుల నిర్వహణ పై చిన్నచూపు కలిగేలా చేయటంలో గతంలోని ప్రభుత్వాలు సఫలమయ్యాయి. ఊరుబడిని సమాజం తమదిగా స్వీకరించే పరిస్థితి లేకుండా చేయగలిగాయి. ఈ నేపథ్యంలో జరిపే బడిబాటలు మొక్కుబడిగా, పత్రికలలో ఫొటోలుగా రిపోర్టులు, రికార్డులు చూపెట్టే ఆచరణకు పరిమితమవ్వకూడదు. వేలాది బడులు మూత వేస్తూ, బడుల్లో ఉపాధ్యాయుల కొరత, మౌలిక సదుపాయాల లేమిని దాచి, నిర్వహించే బడిబాట కార్యక్రమం చేస్తే ఏం ఉపయోగం? అందుకే బడి సమాజానిది, బడి తనచుట్టూర ఉన్న సమాజంలో పిల్లల చదువు జ్ఞానం,ఉపాధి అవకాశాలనే కాదు. వారి జీవితాల్లో, వారి కుటుంబాలలో వెలుగులు నింపేదనే సోయి కలిగించవలసిన అవసరం వుంది. ఊరి బడి రేపటి భవిష్యత్ సమాజాన్ని బాగు పరిచే మనుషులను తయారు చేసే కర్మాగారమనే సోయిని తల్లిదండ్రుల్లో కలిగించవలసిన అవసరముంది. ఇలాంటి గొప్ప కార్యక్రమంలో కేవలం ఉపాధ్యాయులనే భాగస్వాములను చేయటం కాకుండా సమాజంలోని అన్ని వృత్తుల, ఉద్యోగ రంగాల, మహిళా యువజన సంఘాలను సైతం భాగస్వాములను చేయవలసిన అవసరాన్ని గుర్తించాలి. ఊరి బొడ్రాయి కన్నా సర్కార్ బడికి సమాజం ఎక్కువ విలువను ఆపాదించటం రేపటి విజ్ఞాన వికాసానికి దారులు వేస్తుంది. సమిష్టి భాగస్వామ్యం మాత్రమే బడి తరపున ఉత్తమ చదువుల విషయంలో సమాజానికి నమ్మకాన్ని హామీ ఇస్తుంది. గత దశాబ్ద కాలంగా కొనసాగుతున్న బడిబాట విజయవంతమే అయిందని భావిస్తే బడి బయట అన్ని జిల్లాల్లో పెద్దయెత్తున డ్రాపౌట్ విద్యార్థుల సంఖ్య వేలల్లో ఎందుకు కనిపిస్తుంది. వేసవి సెలవుల్లో ఏప్రిల్ చివరివారంలో ఇంగ్లీషు మీడియం కాన్వెంట్లు, కార్పొరేట్ బడులు ప్రచారం ముమ్మరం చేసి అడ్మిషన్ల నమోదు ప్రారంభించారు. మధ్యతరగతి, దిగువ మధ్య తరగతి కుటుంబాల పిల్లలను ఆకర్షించేందుకు వాళ్ల గారడీలు వాళ్లు ప్రదర్శించారు. అందుకే ప్రభుత్వం విద్యా వ్యాపారం చేస్తూ బహిరంగ దోపిడీకి దిగుతున్న కార్పొరేట్ బడులను కట్టుదిట్టం చేయటంపై ప్రభుత్వం దృష్టి సారించాలి. తెలంగాణలో కేవలం 16,683 మంది బడి వయసు పిల్లలు డ్రాపౌట్స్‌గా వున్నారని ప్రస్తుత ప్రభుత్వ రిపోర్టులు తేల్చాయి. అయితే, గ్రామీణ, ఆదివాసీ ప్రాంతాల పరిస్థితులను, గ్రామీణ ,పట్టణ ప్రాంతాల్లోని దళిత, సంచార జాతుల వారి పిల్లలను కూడా పరిగణనలోకి తీసుకుంటే వాస్తవ సంఖ్య లభించేది. ఈ సంఖ్య నమ్మశక్యంగా లేదు. ఒక గ్రామం లేదా ఆవాసం పరిధిలో ఉన్న ప్రభుత్వ బడి వేర్వేరు కారణాలచే మూతబడితే ఆ బడి పిల్లలు దూరంలో వున్న మరో ప్రభుత్వ బడికి పోయి చేరటానికి సిద్ధపడరు. ఇందుకు పలు కారణాలుంటాయి. బాలికలను దూరం పంపించడంలో తల్లిదండ్రులకు భిన్నాభిప్రాయాలు వుండవచ్చును. సామాజిక సమస్యలు, కుల మత కట్టుబాట్లున్న కుటుంబాలలో ఇది ఒక సాకుగా చూపి పిల్లలచే చదువు మానిపిస్తున్నారు. కనీస ఉపాధి కరువైన కుటుంబాలలో ఆర్థిక సమస్య రీత్యా సెకండరీ స్థాయి బాలబాలికలచే బడి మాన్పించి తల్లిదండ్రులు తమతో పనులకు తీసుకెళ్లడం కూడా ఒక కారణంగా భావించాలి. దశాబ్ద కాలంగా పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత, బాలికల మూత్రశాలల కొరత కూడా కారణమని ఇటీవల విద్యార్థి సంఘాలు చేసిన పరిశీలనలో తేలింది. ప్రభుత్వం తరపున మౌలిక సౌకర్యాల లేమి, తల్లిదండ్రుల తరపున పలు రకాల కారణాల కారణంగా సెకండరీ స్థాయిలో డ్రాపౌట్ శాతం పెరిగిపోయింది. గత దశాబ్ద కాలంగా తెలంగాణలో విద్య కర్ణుని చావుకు పది వేల కారణాలన్నట్టు కునారిల్లిపోయింది. దాని ఫలితంగా నమోదు శాతం క్రమంగా తగ్గిపోతున్న క్రమంలో మొక్కుబడి బడిబాటలో విద్యార్థుల నమోదు శాతంపై కాకి లెక్కలు చూపి గత ప్రభుత్వాలు బడిబాట అర్థాన్ని మార్చేశాయి. బడిబాట కేవలం ఉపాధ్యాయులది మాత్రమే కాదు. సమాజంలో ప్రతి ఒక్కరి బాధ్యత అనే కొత్త దృక్పథం ఏర్పడాలి. స్థానిక ప్రజా ప్రతినిధులు,శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యులు, జిల్లా కలెక్టర్ తదితరులు ప్రత్యక్షంగా పాల్గొంటూ బడి చదువుల విషయంలోనూ, మౌలిక సదుపాయాల విషయంలోనూ స్పష్టమైన హామీ ఇవ్వటమే కాదు, ఆచరణ రూపంలో చూపిస్తే ఫలితాలు గుణాత్మకంగా వుంటాయి. బడుల ప్రారంభ సమయంలో మొక్కుబడిగా బడిబాట కార్యక్రమాల షెడ్యూల్ ఇవ్వడం ఉపాధ్యాయులు తిరగడం ఈ యేడు కూడా మామూలుగా అయిపోయింది. బడిబాట విజయవంతం కావడమంటే దాదాపు 25 లక్షల మంది ప్రైవేట్ విద్యాసంస్థల విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు రావాలంటే ప్రభుత్వ విద్య మరింత కొనసాగించాలంటే అందరికీ సమాన విద్య రావాలి.

# బోన్స్‌కి మంచిదని అతిగా పాలు తాగుతున్నారా....?



పాలు.. ప్రతి ఒక్కరి ఆరోగ్యానికి పరిపూర్ణ ఆహారంలో భాగమే..ప్రతి రోజూ రెండు గ్లాసుల పాలు తాగడం వల్ల రెట్టింపు ఆరోగ్యప్రయోజనాలు అందుతాయి. ఒక గ్లాసు పాలలో పూర్తి భోజనంలో ఉన్నన్ని పోషకాలు ఉంటాయి. పాలలో తొమ్మిది రకాల ముఖ్యమైన పోషకాలు లభిస్తాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. పాలు తాగడంతో ఆరోగ్యం, అందం రెట్టింపు అవుతాయంటున్నారు. పాలలో విటమిన్ ఏ, కాల్షియం ఎక్కువ మోతాదులో లభిస్తుంది. కాల్షియం ఎముకలను ధృడంగా మార్చడమే కాకుండా గుండె, రక్తప్రసరణ వ్యవస్థను మెరుగుపరుస్తుంది. పాలు ఎక్కువగా తాగడంతో ప్రమాద సమయాల్లో రక్తస్రావం జరిగినప్పుడు రక్తం తర్వగా గడ్డకట్టేందుకు తోడ్పడుతుంది. అంతేకాదు.. పాలు తాగడం వల్ల బరువును కంట్రోల్‌లో ఉంచుకోవచ్చు అంటున్నారు నిపుణులు. ప్రతి రోజూ పాలు తాగడం వల్ల ఊబకాయం నుంచి దూరంగా ఉండవచ్చు. అలాగే, ఎక్కువ అసిడిటీ ఉన్న పదార్థాలు తినడం వలన అన్నవాహికలో మంట ఏర్పడుతుంది. ఇటువంటి సమయంలో పాలు తాగడం ఉత్తమం. పాలు కూలింగ్ ఏజెంట్‌లా పని చేస్తాయి. పాలు తాగడంతో దంత ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. మెరిసే చర్మాన్ని అందించడంలో పాలు మనకు సహకరిస్తాయి. పాలు తాగడంతో చర్మం నిత్యం హైడ్రేడ్‌గా ఉంటూ మెరుస్తుంది. దీంతో మీకు యవ్వన గ్లో లభిస్తుంది. పాలలో ఉండే ఎక్కువ విటమిన్లు, మినరల్స్ మిమ్మల్ని అనేక వ్యాధుల నుంచి రక్షిస్తాయి. ముఖ్యంగా పాలలో ఉండే లాక్టోస్ మీ కాలేయంలోని చెడు కొలెస్ట్రాల్ తొలగిస్తుంది. కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా, కొన్ని రకాల క్యాన్సర్లను మిమ్మల్ని రక్షిస్తుంది. పాలలో ఉండే విటమిన్ డి శరీరంలో సెరోటోనిన్‌ని ఉత్పత్తి చేస్తుంది. ఇది మానసిక స్థితి, ఆకలి, నిద్రను కంట్రోల్ చేస్తుంది. పాలు తాగడంతో ఆరోగ్యం, అందం రెట్టింపు అవుతాయంటున్నారు. పాలలో విటమిన్ ఏ, కాల్షియం ఎక్కువ మోతాదులో లభిస్తుంది. కాల్షియం ఎముకలను ధృడంగా మార్చడమే కాకుండా గుండె, రక్తప్రసరణ వ్యవస్థను మెరుగుపరుస్తుంది. పాలు ఎక్కువగా తాగడంతో ప్రమాద సమయాల్లో రక్తస్రావం జరిగినప్పుడు రక్తం తర్వగా గడ్డకట్టేందుకు తోడ్పడుతుంది.

## పరగడుపునే యాలకులు మరిగించిన నీటిని తాగితే..?



యాలకులలో పుష్కలమైన ఔషధ గుణాలు ఉన్నాయి. ఒక్క మాటలో చెప్పాలంటే.. యాలకులు పోషకాల నిధిగా పిలుస్తారు. యాలకులను టీలో గానీ, తాగే నీళ్లలో గానీ వేసి మరిగించి తాగితే అనేక ఆరోగ్య ప్రయోజనాలు అందుతాయని మీకు తెలుసా.?యాలకుల్లో విటమిన్లు-రిబోఫ్లేవిన్, నియాసిన్, విటమిన్-సి, ఖనిజాలు-ఐరన్, మాంగనీస్, కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం, పినిన్, సబినిన్, మైసిన్, ఫెలాండ్రిన్, డైటరీ ఫైబర్ పుష్కలంగా లభిస్తుంది. యాలకుల నీరు శరీరంలో పేరుకుపోయిన అదనపు కొవ్వును కరిగిస్తుంది. ఇది బరువు నియంత్రణలో ఉంచేందుకు కూడా సహాయపడుతుంది. యాలకులతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.. యాలకుల నీటిని రోజూ తాగడం వల్ల జలుబు, గొంతు నొప్పి నుండి బయటపడవచ్చు. రోజూ ఒక గ్లాసు యాలకుల నీటిని తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. యాలకుల విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. యాలకుల నీటిని తాగడం వల్ల జీర్ణవ్యవస్థ బలపడటమే కాకుండా, కడుపునొప్పి నుండి ఉపశమనం పొందడంతోపాటు శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. యాలకులలో ఉండే యాంటీఆక్సిడెంట్లు గుండెపోటు ప్రమాదాన్ని తగ్గిస్తాయి.యాలకులకు డిప్రెషన్‌తో పోరాడే ప్రత్యేక సామర్థ్యం ఉంది. మీ రోజువారీ టీలో ఏలకులను వేసి గానీ, లేదంటే ఏలకుల పౌడర్ గానీ వేసుకుని తాగితే..మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది.

## చెప్పులు లేకుండా నడిస్తే ఇన్ని లాభాలా...?



వాకింగ్, జాగింగ్ ఆరోగ్యానికి చాలా మంచిదని చెబుతారు. కానీ చెప్పులు లేకుండా నడవడం వల్ల లాభామా..? నష్టమా అనే విషయం గురించి ఎప్పుడైనా ఆలోచించారా..? కానీ, ఉదయాన్నే పచ్చటి గడ్డిపై చెప్పులు లేకుండా నడవాలని పెద్దలు చెబుతుంటారు. వైద్యులు సైతం ఇదే సూచిస్తున్నారు. అయితే గడ్డిపై మాత్రమే కాకుండా ఏదైనా ఉపరితలంపై కూడకా చెప్పులు లేకుండా నడవడం ప్రయోజనకరమని మీకు తెలుసా.? షూస్‌తో నడవడం వల్ల పాదాలకు నొప్పి కలుగుతుంది. కానీ, చెప్పులు లేకుండా నడవడం వల్ల కీళ్లకు బలం చేకూరుతుంది. అంతేకాదు.. చెప్పులు లేకుండా నడవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయంటున్నారు నిపుణులు. ఆ ప్రయోజనాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం. మంచి నిద్ర కోసం మేలు చేస్తుంది:చెప్పులు లేకుండా నడవడం రాత్రిపూట మంచి నిద్రకు ప్రయోజనకరంగా ఉంటుంది. ఎందుకంటే ఇది మన శరీరంలోని కార్టిసాల్ స్థాయిని తగ్గిస్తుంది. ఇది మంచి నిద్రకు దారితీస్తుంది. ఇది కాకుండా, చెప్పులు లేకుండా నడవడం కూడా స్లిమ్ అవడానికి కారణంగా మారుతుంది. అలాగే, పాదాల నొప్పి నుండి ఉపశమనాన్ని అందిస్తుంది. ఎందుకంటే చెప్పులు లేకుండా నడవడం వల్ల భూమి నుండి పాజిటివ్ ఎనర్జీ వస్తుంది. దీని వల్ల మన ఒత్తిడి తగ్గుతుంది.

## ఎండు నల్లద్రాక్షను ఇలా తింటే.. డాక్టర్ అవసరమే ఉండదట..!



ఆధునిక జీవనశైలి వల్ల కలిగే తీవ్రమైన ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకుని, చాలా మంది అల్పాహారానికి ముందు డ్రై ఫ్రూట్స్‌ను తీసుకోవటం అలవాటుగా చేసుకుంటున్నారు. డ్రైఫ్రూట్స్‌లో నల్ల ఎండుద్రాక్షను రోజూ తీసుకోవడం వల్ల శరీరానికి ఎన్ని ప్రయోజనాలు కలుగుతాయో తెలిస్తే ఆశ్చర్యపోతారు. నల్ల ఎండు ద్రాక్ష తినడంవల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఇది శరీరంలో రక్తహీనతను తగ్గిస్తుంది. జట్టుకు, చర్మానికి ఎంతో మేలు చేస్తుంది. శరీరానికి అవసరమైన పోషకాలు ఇందులో పుష్కలంగా ఉంటాయి. ఫైబర్, చక్కెర, ప్రొటీన్, కాల్షియం, సోడియం, పొటాషియం, మెగ్నీషియం, విటమిన్లు, ఐరన్ ఉన్నాయి. రక్తపోటు, గుండె, కడుపు, ఎముకలు, చర్మం, జుట్టు సమస్యలను త్వరగా తగ్గిస్తుంది. ఎండు నల్ల ద్రాక్షలో శరీరానికి అవసరమైన ప్రొటీన్లు, ఫైబర్, సోడియం, పొటాషియం, మెగ్నీషియం, విటమిన్ సి అధిక మొత్తంలో ఉంటాయి. కాబట్టి వీటిని రాత్రంతా నీళ్లలో నానబెట్టి ఉదయాన్నే తీసుకోవడం వల్ల శరీరానికి అనేక ప్రయోజనాలు కలుగుతాయి. ఇందుకోసం ఎండుద్రాక్షను రాత్రంతా నానబెట్టి, ఉదయాన్నే ఆ నీటిని తాగడం వల్ల జుట్టు బలంగా మారుతుంది. అంతే కాకుండా జుట్టు రాలడాన్ని కూడా సులభంగా తగ్గించుకోవచ్చు. జుట్టు రాలే సమస్యతో బాధపడేవారు దీన్ని రోజూ తీసుకోవడం మరెన్నో ప్రయోజనాలున్నాయి. నల్లని ఎండు ద్రాక్షలో ఐరన్ ఎక్కువగా ఉంటుంది. కాబట్టి ఈ ద్రాక్షను రోజూ బ్రేక్ ఫాస్ట్ లో భాగంగా తీసుకోవడం వల్ల రక్తహీనత సమస్యల నుంచి సులభంగా బయటపడవచ్చు. నల్ల ద్రాక్షలో విటమిన్ సి, ప్రొటీన్లు అధిక మొత్తంలో లభిస్తాయి. కాబట్టి దీన్ని రోజూ తీసుకోవడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. పొటాసియం ఎక్కువగా ఉంటుంది. ఇది గుండె ఆరోగ్యానికి మంచిది. గుండెను బలపరచడంతోపాటు సమస్యలను తగ్గిస్తుంది. ఎడు ద్రాక్షలోని రెస్ వెరాట్రాల్ భాగం రక్త ప్రవాహాన్ని మెరుగుపరుస్తుంది. ఇది రక్తం గడ్డ కట్టడాన్ని తగ్గిస్తుంది.

## స్వీట్ కార్న్ ప్రయోజనాలు...!



స్వీట్‌కార్న్ అంటేనే ఫైబర్‌కు చిరునామాగా చెబుతారు. మలబద్ధకం, పైల్స్‌తో బాధపడుతున్న వారికి ఈ స్వీట్‌కార్న్ మంచి పరిష్కారం లభిస్తుంది. తియ్యటి మొక్కజొన్నల్లో యాంటీ ఆక్సిడెంట్‌లు పెద్ద మొత్తంలో ఉంటాయి.ఇవి క్యాన్సర్‌కు కారణమయ్యే ఫ్రీరాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. ముఖ్యంగా బ్రెస్ట్, లివర్ క్యాన్సర్‌కు చెక్ పెట్టడంలో యాంటీ ఆక్సిడెంట్స్ కీలక పాత్ర పోషిస్తాయి. స్వీట్ కార్న్ తింటే ఎసిడిటీ సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. స్వీట్ కార్న్ తీసుకోవడం వల్ల మలబద్ధకం, గ్యాన్, ఎసిడిటీ సమస్యలు కూడా నయమవుతాయి. స్వీట్ కార్న్‌లో అనేక రకాల పోషకాలు ఉన్నాయి. ఇవి కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. స్వీట్‌కార్న్‌లలో ఉండే విటమిన్-సి, కెరోటినాయిడ్స్, బయోఫ్లెవనాయిడ్స్ గుండె పనితీరును మెరుగుపరుస్తాయి. స్వీట్ కార్న్‌లో విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా లభిస్తాయి. వీటిలో ఉండే విటమిన్ బి-12, ఐరన్, ఫోలిక్ యాసిడ్‌లు రక్తహీనతకు చెక్ పెడుతుంది. అదేవిధంగా తియ్యటి మక్కజొన్నల్లోని ఫాస్ఫరస్, మెగ్నీషియం, మ్యాంగనీస్, ఐరన్, కాపర్, జింక్ వంటి ఖనిజాలు.. ఎముకలు, కిడ్నీల పనితీరు మెరుగుపడేలా చేస్తాయి.నిత్యం ఒత్తిళ్లతో పనిచేసే వారికి స్వీట్ కార్న్ మంచి మందులా పనిచేస్తుంది. అందులో ఉండే ఫినోలిక్ ఫైటో కెమికల్స్ హైపర్ టెన్షన్‌ను తగ్గిండచంలో బాగా పనిచేస్తాయి. స్వీట్ కార్న్‌లు చాలా వేగంగా జీర్ణమవుతాయి. అందువల్ల శరీరానికి తక్షణమే కావాల్సినంత శక్తి వస్తుంది. అందువల్ల స్వీట్‌కార్న్‌ను ప్రతిరోజూ కచ్చితంగా ఆహారంలో భాగం చేసుకుంటే ఆరోగ్యం ఆహ్లాదకరంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. స్వీట్ కార్న్‌లో కెరోటినాయిడ్స్, లుటిన్ ఉంటాయి. దీని వల్ల కంటిశుక్లం వచ్చే ప్రమాదం తగ్గుతుంది. స్వీట్ కార్న్‌లో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి పుష్కలంగా ఉన్నాయి.


## వంశపారంపర్యంగా వచ్చే సికిల్ సెల్ అనీమియా....!



రక్తానికి సంబంధించిన అనేక రకాల వ్యాధులు ఉన్నాయి. ఈ వ్యాధులలో ఒకటి 'సికిల్ సెల్ అనీమియా'. ఈ వ్యాధి బారిన పడిన వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ప్రతి సంవత్సరం కొన్ని కేసులు నమోదవుతున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం.. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 44 లక్షల మంది ఈ వ్యాధితో బాధపడుతున్నారు. భారతదేశంలో కూడా ఈ వ్యాధి బారిన పడిన వారున్నారు. ఇది ప్రమాదకరమైన రక్త సంబంధిత రుగ్మత. వ్యాధిని గుర్తించి సకాలంలో చికిత్స చేయకపోతే.. రోగి మరణించే ప్రమాదం ఉంది.

సికిల్ సెల్ అనీమియా వ్యాధి కారణంగా రోగి చాలా సమస్యలను ఎదుర్కొంటాడు. ఈ సమస్య పుట్టుకతో కూడా రావచ్చు. ఈ వ్యాధి గురించి ప్రముఖ వైద్యులు కొన్ని సలహాలు సూచనలు చేశారు. సికిల్ సెల్ అనీమియా వ్యాధి ఎర్ర రక్త కణాలను ప్రభావితం చేస్తుందని.. దీని కారణంగా శరీరంలో ఎర్ర కణాల లోపం ఏర్పడుతుందని మ్యాక్స్ హాస్పిటల్‌లోని ఆంకాలజిస్ట్, హెమటాలజిస్ట్ డాక్టర్ రోహిత్ కపూర్ వ్యాధి లక్షణాలను గురించి వివరిస్తున్నారు. సికిల్ సెల్ అనీమియా వ్యాధి వల్ల ఎర్రరక్తకణాల ఆకారం కొడవలిలాగా మారుతుంది. దీంతో శరీరంలో రక్తప్రసరణ సక్రమంగా జరగదని తెలిపారు. కొడవలి కణ రక్తహీనత అనేది ఒక వంశానుగత రక్త రుగ్మతని తెలిపారు. హిమోగ్లోబిన్ ప్రోటీన్ అసాధారణత శరీరంలో ఉన్న ఎర్ర రక్త కణాల విచ్ఛిన్నానికి ప్రధాన కారణం. ఇది కొన్ని జన్యుపరమైన కారణాల వల్ల జరగవచ్చు. అందుకే సికిల్ సెల్ అనేది జన్యుపరమైన వ్యాధి.. ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా 3 లక్షల మంది పిల్లలు సికిల్ సెల్ అనీమియా కారణంగా జన్మిస్తున్నారు. తల్లిదండ్రులిద్దరికీ ఈ వ్యాధి ఉన్నట్లు అయితే వీరికి జన్మించే శిశివుకి కూడా ఈ వ్యాధి బారిన పడతారు. స్కిన్ సెల్ అనీమియా కారణంగా ఎర్ర రక్త కణాల నిర్మాణం వేగం తగ్గుతుందని డాక్టర్ రోహిత్ కపూర్ వివరించారు. కణాల జీవితకాలం కూడా తగ్గిపోతుంది. ఒక సాధారణ వ్యక్తిలో ఎర్ర రక్త కణాలు 120 రోజుల పాటు జీవించి మళ్ళీ ఆరోగ్యకరమైన కొత్త కణాలు ఏర్పడిన తర్వాత నాశనం అవుతాయి. అయితే సికిల్ సెల్ వ్యాధి ఉన్న రోగిలో ఈ ఎర్ర రక్త కణాల జీవిత కాలం 20 నుంచి 30 రోజులు మాత్రమే.. ఇవి కేవలం ముప్పై రోజుల్లోనే నాశనం అవుతాయి. సికిల్ సెల్‌లో ఎర్ర రక్త కణాలు చాలా నెమ్మదిగా ఉత్పత్తి అవుతాయి కనుక వ్యక్తి శరీరంలో రక్తం లేకపోవడంతో రక్త హీనత ఏర్పడుతుంది. అటువంటి పరిస్థితిలో.. రోగికి ఎముక మజ్జ మార్పిడి ద్వారా చికిత్స చేస్తారు. అయితే ఎక్కువ సందర్భాలలో దాత అందుబాటులో ఉండడం లేదు.


## ఇలా వాడితే అద్భుతం చూస్తారు..!



మన శరీరానికి ఎన్నో రకాల ఆరోగ్యకర ప్రయోజనాలను అందించే సిరి ధాన్యాలలో రాగులు కూడా చాలా ముఖ్యమైనవి. వీటితో చాలా మంది చాలా రకాల పదార్థాలను చేసుకుని తింటుంటారు. రాగుల్లో క్యాల్షియం పుష్కలంగా ఉండటం వల్ల ఎముకలు బలంగా ఉండేందుకు సహాయపడుతుంది. దానిలోని కాల్షియం పిల్లల సక్రమ ఎదుగుదలకు తోడ్పడుతుంది. వయస్సు పెరిగే వారికి కూడా ఇందులోని కాల్షియం బాగా సహాయపడుతుంది. ఇంకా మహిళలు ఎముకల పటుత్వానికి రాగులతో తయారు చేసిన రాగి మాల్ట్‌ను తాగడం మంచిది. రాగులతో కలిగే ప్రయోజనాలేంటో తెలుసుకుందాం. రాగి మాల్ట్ ఎముకల పటుత్వానికి ధాతువుల నిర్మాణానికి తోడ్పడుతుంది. రాగి జావను తాగితే మన శరీరానికి శక్తి లభిస్తుంది. అలాగే రాగుల్లో ఉండే పోషకాలు కూడా మనకు అందుతాయి. ముఖ్యంగా ప్రోటీన్లు, ఏ, బి, సి విటమిన్లు, మినరల్స్ అందుతాయి. దీంతో జీర్ణశక్తి పెరుగుతుంది. రాగుల్లో అమినో యాసిడ్స్ వీటిన ట్రిప్టోఫాన్ అనే అమినోఆమ్లం కలిగి ఉండటం వల్ల రాగులు ఆకలి తగ్గిస్తుంది. బరువును నియంత్రణలో ఉంచుతుంది. రాగిపిండితో తాయారు చేసే ఆహారాలు తీసుకోవడం వల్ జీర్ణక్రియను నిదానం చేస్తుంది. గుండె బలహీనత, ఉబ్బసం తగ్గిస్తుంది. వృద్ధాప్యంలో వున్న వారు రాగులతో తయారు చేసిన ఆహార పదార్థాలను భుజించడం వల్ల శరీరానికి బలం, శక్తి చేకూరుతాయి. రాగులను నిత్యం ఆహారంలో భాగం చేసుకుంటే వల్ల శరీరానికి బలం, శక్తి చేకూరుతాయి. వృద్ధాప్య ఛాయలు త్వరగా రావు. చర్మం కాంతివంతంగా, మృదువుగా ఉంటుంది. ఎప్పుడూ యవ్వనంగా కనిపిస్తారు. రాగుల్లో ఐరన్ పుష్కలంగా ఉండడం వల్ల రక్తహీనత సమస్య నుంచి బయట పడవచ్చు. మధుమేహ వ్యాధికి రాగులతో చేసిన ఆహార పదార్థాలు, రాగుల గంజి, పాలల్లో కలిపి తింటే చక్కని ఔషధంగా పనిచేస్తుంది. ఇంకా మహిళలు ఎముకల పటుత్వానికి రాగులతో తయారు చేసిన రాగి మాల్ట్‌ను తాగడం మంచిది. రాగులతో కలిగే ప్రయోజనాలేంటో తెలుసుకుందాం. రాగి మాల్ట్ ఎముకల పటుత్వానికి ధాతువుల నిర్మాణానికి తోడ్పడుతుంది. రాగి జావను తాగితే మన శరీరానికి శక్తి లభిస్తుంది. అలాగే రాగుల్లో ఉండే పోషకాలు కూడా మనకు అందుతాయి. ముఖ్యంగా ప్రోటీన్లు, ఏ, బి, సి విటమిన్లు, మినరల్స్ అందుతాయి. దీంతో జీర్ణశక్తి పెరుగుతుంది. రాగుల్లో అమినో యాసిడ్స్ వీటిన ట్రిప్టోఫాన్ అనే అమినోఆమ్లం కలిగి ఉండటం వల్ల రాగులు ఆకలి తగ్గిస్తుంది.





# ఓటీటీలోకి వచ్చేసిన 'పీటీ సర్'.. స్ట్రీమింగ్ ఎక్కడంటే.?




తమిళ సంగీత దర్శకుడు నటుడు హిప్‌హాప్ తమిళన్ (ఆది) ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం 'పీటీ సర్. ఈ సినిమాకు కార్తీక్ వేణుగోపాలన్ దర్శకత్వం వహించగా.. కాశ్మీరా పరదేశి, అనిఖా సురేంద్రన్ కథానాయికలుగా నటించారు. స్కూల్ కం స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన ఈ చిత్రం మే 24న థియేటర్లలో విడుదలై మిశ్రమ స్పందన తెచ్చుకుంది. భారీ అంచనాల నడుమ వచ్చినప్పటికీ కలెక్షన్ల పరంగా బాక్సాఫీస్‌ను మెప్పించలేకపోయింది. అయితే తాజాగా ఈ చిత్రం ఓటీటీలోకి వచ్చేసింది.

ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్‌లో ఈ సినిమా ప్రస్తుతం స్ట్రీమింగ్ అవుతుంది. ప్రస్తుతం ఈ సినిమా తమిళంలో అందుబాటులో ఉండగా.. తెలుగుతో పాటు ఇతర భాషల్లోనూ అందుబాటులోకి తీసుకొచ్చే అవకాశాలున్నాయని టాక్ నడుస్తోంది.


## సూపర్ హీరోగా సాయి ధరమ్ తేజ్.. హనుమాన్ మేకర్స్‌తో కొత్త ప్రాజెక్ట్




మెగా సుప్రీమ్ హీరో సాయి దుర్గ తేజ్ కొత్త ప్రాజెక్ట్‌ను మొదలుపెట్టాడు. గతేడాది విరుపాక్ష, బ్రో సినిమాలతో సూపర్ హిట్లు అందుకున్న ఈ నటుడు మరో క్రేజీ కాంబోను లైన్‌లో పెట్టాడు. హనుమాన్ సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సాయి తేజ్ తన కొత్త సినిమాను చేయబోతున్నాడు. ఈ సినిమాతోనే రోహిత్ కేపీ దర్శకుడిగా పరిచయమవుతుండగా.. హనుమాన్ నిర్మాతలు కె. నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. SDT18గా వస్తున్న ఈ ప్రాజెక్ట్ నేడు షూటింగ్ ప్రారంభించిందని మేకర్స్ అధికారికంగా వెల్లడించారు. దీనితో పాటు ఒక పోస్టర్‌ను వదిలారు. ఇక ఈ పోస్టర్ చూస్తే.. సాయి ధరమ్ తేజ్ ఇందులో శక్తివంతమైన పాత్రలో నటించబోతున్నట్లు తెలుస్తుంది. ఈ పోస్టర్‌లో అతని రాక కోసం ఎదురుచూస్తున్న భూమి. అతను లోతుల నుండి పైకి లేచాడు అంటూ రాసుకోచ్చారు. ఈ మూవీపై దర్శకుడు మాట్లాడుతూ.. ఈ చిత్రం కోసమే నిర్మించిన ఓ భారీ సెట్‌తో తొలిషెడ్యూల్ జరుగుతోంది. తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా చిత్రంగా ఎస్‌డీటీ 18 రూపొందుతోంది. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో తెలియజేస్తాం' అన్నారు.

## ఒక హిట్ లేకపోయినా

# వరుస సినిమాలు....?



ఎంతోమంది నటీమణులు సినీ పరిశ్రమలోకి వస్తున్నారు. అలా వచ్చే వారిలో ఎవరు అయితే కెరీర్ ను ప్రారంభించిన మొదటి ఒకటి, రెండు సినిమాలలో మంచి విజయాలను అందుకుంటారో వారికే మంచి సినిమా అవకాశాలు దక్కుతూ ఉ ంటాయి. అలా అందుకొని వారిలో ఎక్కువ శాతం మంది తక్కువ కాలంలోనే ఇండస్ట్రీలో కనుమరుగైతారు. కానీ కొంతమంది నటీమణులు మాత్రమే ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చాక వరుస అపజయాలు దక్కిన కూడా వరుసగా క్రేజీ సినిమాలలో అవకాశాలను దక్కించుకుంటూ కెరీర్ ను ముందుకు సాగిస్తుంటారు. ప్రస్తుతం ఇలా కెరీర్ను కొనసాగిస్తున్న వారిలో సాక్షి వైద్య ఒకరు. ఈ బ్యూటీ అక్కినేని అఖిల్ హీరోగా సురేందర్ రెడ్డి దర్శకత్వంలో రూపొందిన ఏజెంట్ అనే స్పై యాక్షన్ ఎంటర్టైనర్ మూవీతో తెలుగు తెరకు పరిచయం అయింది. మంచి అంచనాల నడుమ విడుదల అయిన ఈ సినిమాబాక్స్ ఆఫీస్ దగ్గర పెద్దగా ప్రభావం చూపలేదు. దానితో ఈ సినిమాబాక్స్ ఆఫీస్ దగ్గర ఫ్లాప్ అయ్యింది. నటించిన మొదటి సినిమానే ఫ్లాప్ కావడంతో సాక్షికి ఆ తర్వాత సినిమా అవకాశాలు తెలుగులో రావడం కష్టం అని చాలా మంది అనుకున్నారు. కానీ ఆ తర్వాత వరుణ్ తేజ్ హీరోగా ప్రవీణ్ సత్తార్ దర్శకత్వంలో రూపొందిన గాండీవ దారి అర్జున సినిమాలో ఈ బ్యూటీకి హీరోయిన్గా అవకాశం దక్కింది. ఈ సినిమా కూడా పర్వాలేదు అనే స్థాయి అంచనాల నడమ విడుదల అయింది. చివరగా చూస్తే ఈ మూవీ కూడా బాక్స్ ఆఫీస్ దగ్గర బోల్తా కొట్టింది. ఇలా నటించిన రెండు మూవీలు కూడా ఫ్లాప్ కావడంతో ఈమెకు తెలుగులో ఇకపై అవకాశాలు రావడం కష్టమే అని జనాలు మళ్ళీ అనుకున్నారు.

# షాకింగ్ విషయాన్ని బయటపెట్టిన కియారా..!




త్రిబుల్ ఆర్ సినిమాతో గ్లోబల్ స్థాయిలో విజయాన్ని అందుకున్న మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ చేస్తున్న లేటెస్ట్ సినిమా గేమ్ చేంజర్. భారీ బడ్జెట్ తో వస్తున్న ఈ సినిమా శంకర్ దర్శకత్వంలో రూపొందుతోంది. ఇకపోతే ఇందులో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ సరసన బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ హీరోయిన్గా కనిపించబోతోంది. ఇప్పటికే ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాని ఎప్పుడు విడుదల చేస్తారు అన్నదానిపై మాత్రం క్లారిటీ ఇవ్వలేదు. అయితే తాజాగా బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ తన పదేళ్ల కెరియర్ను పూర్తి చేసుకుంది. దీంతో ఆమె ఈ విషయంపై చేసిన కామెంట్స్ ప్రస్తుతం సోషల్ మీడియా వేదికగా వైరల్ అవుతున్నాయి.

అయితే ఈమె ఇప్పటివరకు సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చి దశాబ్దం పూర్తయింది. 2014లో ఆమె ఫగ్లి అనే ఒక సినిమాలో హీరోయిన్ గా నటించింది. ఇందులో భాగంగానే ఆమె తన కెరీర్ గురించి మాట్లాడుతూ.. కుటుంబంతో కలిసి చూసే సినిమాల్లో భాగం కావడమే నా లక్ష్యం అని చెప్పిన కియారా.. నటిగా ఎదగాలనే లక్ష్యంతో 21 ఏళ్ల వయసులోనే కెరీర్‌ను ప్రారంభించాను అని గుర్తు చేసుకుంది. కెరీర్ ప్రారంభంలో ఏం చేస్తున్నానో కూడా తెలియదు, ప్రేక్షకులకు ఎలా దగ్గరవ్వాలో కూడా తెలియదు, అసలు ఎలాంటి సినిమాలు ఎంచుకోవాలో కూడా అవగాహన లేదు. ఈ సినిమాని ఎప్పుడు విడుదల చేస్తారు అన్నదానిపై మాత్రం క్లారిటీ ఇవ్వలేదు. అయితే తాజాగా బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ తన పదేళ్ల కెరియర్ను పూర్తి చేసుకుంది. దీంతో ఆమె ఈ విషయంపై చేసిన కామెంట్స్ ప్రస్తుతం సోషల్ మీడియా వేదికగా వైరల్ అవుతున్నాయి.

# వేడి వాతావరణంలో కార్ల పనితీరు తగ్గుతుందా....?

వేసవి కాలం ముగిసిపోయినా.. భానుడి ప్రతాపం మాత్రం తగ్గలేదు. తెలుగు రాష్ట్రాల్లో వరుణుడు అడపాదడపా తన ప్రభావం చూపుతున్నా.. సూర్యతాపం తగ్గడం లేదు. దీంతో జనాలు అల్లాడిపోతున్నారు. సాధారణంగా వేసవి సమయంలో మనుషులతో పాటు వాహనాలపై కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సి ఉంటుంది. అయితే ఇప్పుడు వేసవి అయిపోయినా వాహనాలకు జాగ్రత్తలు తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా కార్లకు సక్రమమైన మెయింటెన్స్ అవసరం. అయితే అందుకోసం సర్వీస్ సెంటర్‌కు తీసుకు వెళ్లడం లేదా.. ఖరీదైన మరమ్మతులు చేయాల్సిన అవసరం లేదు. కొన్ని సాధారణ చిట్కాలను అనుసరించడం ద్వారా మీ వాహనం వేడి పరిస్థితుల్లో సమర్థంగా నడుస్తుంది. ఆ చిన్న చిన్న చిట్కాలను ఇప్పుడు తెలుసుకుందాం.. నిర్లక్ష్యం వద్దు.. వేసవి అయిపోయింది కదా అని ప్రాథమికంగా కార్ల మెయింటెన్స్ ను నిర్లక్ష్యం చేయడం వల్ల ఇంధన సామర్థ్యం తగ్గే అవకాశం ఉంది. కారు పనితీరును దెబ్బతీస్తుంది. అలాగే వేడి వాతావరణం కారు బయటి పెయింట్‌ను సైతం దెబ్బతీస్తుంది. అందుకే ఈ చిట్కాలను పాటించండి.. ఏసీని తనిఖీ చేయండి.. వేసవిలో ఓవర్ టైం పని చేసే అతి ముఖ్యమైన భాగాలలో ఎయిర్ కండిషనింగ్ సిస్టమ్ ఒకటి. వేసవిలో క్యాబిన్‌ను చల్లబరచడానికి చాలా సమయం పడుతుందని వాహన యజమానులు తరచూ తమ ఏసీ యూనిట్ల గురించి ఫిర్యాదు చేస్తుంటారు. దీన్ని నివారించడానికి, నేరుగా సూర్యకాంతి కింద కారును పార్క్ చేయకుండా చూసుకోండి. పైకప్పు కింద లేదా కనీసం నీడ అందుబాటులో ఉన్న చెట్టు కింద పార్క్ చేయాలని నిపుణులు చెబుతున్నారు. దీనితో పాటు ఏసీ యూనిట్ని టెక్నీషియన్తో తనిఖీ చేసి, ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కరించేలా చూసుకోవాలి. అలాగే, క్యాబిన్ ఎయిర్ ఫిల్టర్ శుభ్రంగా ఉందని నిర్ధారించుకోవాలి.




# భారత్‌లో రూ. 1400 కోట్లు పెట్టుబడి పెట్టనున్న క్రికెట్ దిగ్గజం





స్పిన్ దిగ్గజం, శ్రీలంకన్ ఆల్ టైమ్ గ్రేట్ ప్లేయర్ ముత్తయ్య మురళీథరన్ భారత్‌లో భారీ పెట్టుబడులు పెట్టనున్నాడు. కర్ణాటకలోని చామరాజనగర్ జిల్లాలో (బడనగుప్పే అనే ప్రాంతంలో) 1400 కోట్ల పెట్టుబడితో బెవరేజ్ యూనిట్ (శీతల పానీయాల తయారీ కేంద్రం) స్థాపించనున్నాడు. ఇందు కోసం కర్ణాటక ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్నాడు. కర్ణాటక ప్రభుత్వం మురళీ స్థాపించబోయే 'ముత్తయ్య బెవరేజెస్ అండ్ కన్ఫెక్షనరీస్' సంస్థకు బడనగుప్పేలో 46 ఎకరాల స్థలాన్ని కేటాయించింది. ఈ మేరకు మురళీ, కర్ణాటక ప్రభుత్వం మధ్య ఒప్పందం కుదిరింది. ఈ విషయాన్ని కర్ణాటక భారీ పరిశ్రమల శాఖ మంత్రి ఎంబీ పాటిల్ ధృవీకరించారు. మురళీ శీతల పానీయాల యూనిట్ వచ్చే ఏడాది జనవరి నుంచి పనులను ప్రారంభించాలని భావిస్తుంది. మురళీ ఈ శీతల పానీయాల వ్యాపారాన్ని శ్రీలంకలో విజయవంతంగా నడుపుతున్నాడు. తన వ్యాపారాన్ని భారత్‌లో విస్తరించడంలో భాగంగా అతను తొలుత కర్ణాటకలో పెట్టుబడులు పెట్టనున్నాడు. కర్ణాటక పరిశ్రమల మంత్రి చెప్పిన ప్రకారం మురళీ త్వరలో తన వ్యాపారాన్ని ధార్వడ్ జిల్లాకు కూడా విస్తరించనున్నాడు. కర్ణాటక ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకునే క్రమంలో మురళీ ఇటీవల ఆ రాష్ట్ర పరిశ్రమల మంత్రి ఎంబీ పాటిల్‌ను కలిశారు.

# ఎగుమతుల్లో ఆంధ్రా టాప్....!



**ముంబయి :** భారత సముద్ర అహార ఉత్పత్తుల ఎగుమతుల్లో విలువ పరంగా తగ్గుదల చోటు చేసుకున్నప్పటికీ.. ఆంధ్రప్రదేశ్ మెజారిటీ వాటాను కలిగి ఉంది. గడిచిన ఆర్థిక సంవత్సరం (2023-24)లో దేశం నుంచి 7.38 బిలియన్ డాలర్ల (రూ.61,565 కోట్లు) ఎగుమతులు జరిగాయని వాణిజ్య మంత్రిత్వ శాఖ బుధవారం ఓ రిపోర్ట్‌లో వెల్లడించింది. ఇంతక్రితం 2022-23లో 8.0 బిలియన్ డాలర్ల (రూ.66,739 కోట్లు) ఎగుమతులు నమోదయ్యాయి. మొత్తం ఎగుమతుల్లో ఆంధ్రప్రదేశ్ 32 శాతం మెజారిటీ వాటా కలిగి ఉంది. ఇదే సమయంలో పరిమాణం పరంగా 17,35,286 మెట్రిక్ టన్నుల ఉత్పత్తులు ఎగుమతి కాగా.. గడిచిన 2023-24లో 17,81,602 టన్నులకు ఎగుమతులు పెరిగాయి. సంఖ్యా పరంగా భారత్ ఆల్‌టైం రికార్డ్ స్థాయిలో 17.81 లక్షల టన్నుల ఎగుమతులు సాధించిందని మెరైన్ ప్రొడక్ట్స్ ఎక్స్‌పోర్ట్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎంపిఇడిఎ) ఛైర్మన్ డివి స్వామి తెలిపారు. అమెరికా, యూరోపియన్ యూనియన్ మార్కెట్లలో పలు సవాళ్లు నెలకొన్నప్పటికీ మెరుగైన ప్రగతి నమోదయ్యిందన్నారు. గడిచిన ఆర్థిక సంవత్సరంలో ఫ్రొజెన్ రొయ్యల ఎగుమతులు 4.88 బిలియన్ డాలర్లుగా చోటు చేసుకున్నాయి. మొత్తం ఎగుమతుల్లో పరిమాణం పరంగా వీటి వాటనే 40.19 శాతంగా ఉంది. డాలర్ల విలువ పరంగా ఏకంగా 66.12 శాతం వాటాను కలిగి ఉన్నాయి. ఒక్క అమెరికన్ మార్కెట్‌కే 2.97 లక్షల టన్నుల రొయ్యల ఎగుమతులు జరిగాయి.

# ఏసీ ధరలకు ఎండల మంట....!



ఉత్తర భారతాన్ని ఠారెత్తిస్తున్న ఎండల వల్ల, ఎయిర్ కండీషనర్ల (ఏసీ)కు గిరాకీ విపరీతంగా పెరిగింది. ఫలితంగా దక్షిణాది రాష్ట్రాల నుంచి కూడా ఏసీల నిల్వలను ఉత్తరాదికి కంపెనీలు తరలిస్తున్నాయి. డిమాండ్‌కు తగ్గట్లు ఏసీలు సత్వరం తయారు చేసేందుకు అవసరమైన విడిభాగాలను విదేశాల నుంచి విమానాల్లో దిగుమతి చేసుకుంటున్నందున, రవాణా ఛార్జీలు అధికమవుతున్నాయి. ఏసీల తయారీలో కీలకమైన రాగి, అల్యూమినియం, స్టీల్ ధరలు కూడా ఈ ఏడాది ప్రారంభంతో పోలిస్తే బాగా పెరిగినందున, మొత్తంమీద ఏసీల ధరలు 4-8% అధికమయ్యాయని కంపెనీల నిర్వాహకులు చెబుతున్నారు. సాధారణంగా ఏటా జనవరి నుంచి మే నెల వరకు ఏసీలకు గిరాకీ అధికంగా ఉంటుంది. ఏసీలకు డిమాండ్‌ను అంచనా వేసుకుని, కంపెనీలు ఏటా అక్టోబరు-డిసెంబరు నెలల్లోనే విడిభాగాలు, ముడిపదార్థాలు సిద్ధం చేసుకుంటాయి. అవసరమైన వాటిని నౌకల ద్వారా దిగుమతి చేసుకుంటాయి కనుక రవాణా ఛార్జీలు అదుపులో ఉంటాయి. సాధారణంగా మే తరవాత ఏసీల అమ్మకాలు నెమ్మదిస్తాయి.

# నెలలో రెట్టింపైన ఉల్లి ధర..

## ఎగుమతి సుంకంపై మంత్రి ఏమన్నారంటే...

ప్రభుత్వం ఉల్లిపై విధించిన 40 శాతం ఎగుమతి సుంకాన్ని తొలగించే అవకాశం లేదని ఇటీవల కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌ను కలిసిన వాణిజ్య వర్గాలు తెలిపాయి. ఉల్లి ధర గడిచిన 15 రోజుల్లో దాదాపు 40 శాతం పెరిగింది. గత నెలతో పోలిస్తే ఏకంగా రెట్టింపైందని మార్కెట్ గణాంకాలు చెబుతున్నాయి. లాసల్‌గావ్ అగ్రికల్చరల్ ప్రొడ్యూస్ మార్కెట్ కమిటీ(ఏపీఎంసీ) ధరల ప్రకారం కేజీ ఉల్లి ధర మంగళవారం రూ.28గా ఉంది. ఉల్లి ధరల పెరుగుదలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం గతనెలలో ఏకంగా 40 శాతం ఎగుమతి సుంకాన్ని విధించింది. ఈ చర్యతో ఉల్లి ఎగుమతులు భారీగా తగ్గి, వాటి ధరలు నిలకడగా ఉంటాయన్నది ప్రభుత్వ యోచన. మార్కెట్‌లో ఉల్లి ధరలు పెరుగుతున్నా దాన్ని గరిష్ఠ స్థాయిలో పండించే రాష్ట్రాల్లో గతంలో వర్షాభావం వల్ల దిగుబడి తగ్గింది. కర్ణాటకలోని రైతులు ఉల్లిని అధికంగా పండిస్తుంటారు. అయితే హీట్‌వేవ్స్ వల్ల రబీలో రైతులు ఉల్లి సాగుపై ఆసక్తి చూపించలేదు. దేశీయంగా ప్రతి నెలా దాదాపు 13 లక్షల టన్నుల ఉల్లి వినియోగమవుతుంది. దేశంలో ఉల్లి ఎక్కువగా మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్ణాటక, గుజరాత్, రాజస్థాన్ రాష్ట్రాల్లో పండుతుంది. 65 శాతం పంట ఒక్క రబీలోనే వస్తుంది.



# ఈ చిట్కాలతో ఆన్ లైన్ షాపింగ్ సురక్షితం...





ఆన్ లైన్ షాపింగ్ విధానం వచ్చాక ప్రజలందరూ చాలా సులభంగా, తొందరగా షాపింగ్ చేస్తున్నారు. ఇంటి దగ్గరే ఉండి తమకు నచ్చిన వస్తువులను కొనుగోలు చేసుకుంటున్నారు. దీనివల్ల సమయంతో పాటు డబ్బులు కూడా ఆదా అవుతున్నాయి. ఒకేసారి అనేక వస్తువులను పరిశీలించి, ధరల వివరాలు తెలుసుకుని తమకు నచ్చిన దానిని ఎంచుకునే సౌలభ్యం కూడా దీనిలో లభిస్తుంది. గతంలో షాపింగ్ చేయాలంటే పెద్ద పనిలా ఉండేది. ఏ వస్తువులను కొనుగోలు చేయాలో ముందు నిర్ణయించుకోవాలి. అవి దొరికే దుకాణాల వద్దకు వెళ్లాలి. బస్సులు, లేదా ఆటోలలో అక్కడకు వెళ్లి కొనుగోలు చేయాలి. వాటిని మళ్లీ మన ఇంటికి తీసుకురావాలి. ఈ విధానంలో డబ్బులు కూడా ఎక్కువగా ఖర్చు అయ్యేవి. ఆన్ లైన్ షాపింగ్ విధానంలో ఆ ఇబ్బందులు తప్పాయి. దుకాణాలకు తిరిగి వస్తువులను కొనాల్సిన అవసరం తప్పింది.

# ఈ కంపెనీ వాహనాలు ఇప్పుడే కొనేయండి.....!




దేశంలోని ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీ టాటా మోటార్స్ కస్టమర్లకు షాక్ ఇచ్చింది. వాణిజ్య వాహనాల ధరలను పెంచుతున్నట్లు ప్రకటించింది. టాటా మోటార్స్ వాహనాలు సుమారు 2 శాతం పెరగనున్నాయి. జూలై 1 నుంచి కొత్త ధరలు అమల్లోకి రానున్నాయి. కమోడిటీ ధరల పెరుగుదల కారణంగా తమ వాహనాల రేట్లను పెంచాల్సి వస్తోందని టాటా మోటార్స్ బుధవారం తెలిపింది. టాటా మోటార్స్ ప్రస్తుతం కొత్త ఉత్పత్తులను తీసుకురావడానికి సన్నాహాలు చేస్తోందని ఒక ప్రకటన విడుదల చేసింది. జెన్ నెక్ట్స్ కస్టమర్ల అవసరాలకు అనుగుణంగా భారత్, బ్రిటన్, అమెరికా, ఇటలీ, దక్షిణ కొరియాల్లో ఈ వాహనాలను డిజైన్ చేస్తున్నారు. ఈ వాహనాలన్నీ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఉంటాయి. ఆదాయం పరంగా దేశంలో అతిపెద్ద ఆటోమొబైల్ కంపెనీ అయిన టాటా మోటార్స్ చివరిసారిగా మార్చిలో తన వాణిజ్య వాహనాల ధరలను 2 శాతం పెంచింది. 2024 ఆర్థిక సంవత్సరంలో టాటా మోటార్స్ ఆదాయం 52.44 బిలియన్ డాలర్లుగా ఉంది. ఈ ఏడాది టాటా మోటార్స్ షేరు కూడా మంచి పనితీరును కనబరుస్తోంది. 26.6 శాతం పెరిగింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ)లో కంపెనీ షేరు ప్రస్తుతం (బుధవారం మధ్యాహ్నం) రూ.983 వద్ద ట్రేడవుతోంది. గత కొన్ని రోజులుగా ఇది నిరంతరాయంగా పెరుగుతోంది. ఈ ఏడాది కూడా పలుమార్లు రూ.1000 మార్కును దాటింది.

# పదేళ్లలో 100 బిలియన్ల పెట్టుబడులు!




న్యూఢిల్లీ: వచ్చే దశాబ్ద కాలంలో పర్యావరణహిత ఇంధనం (రెనూవెబుల్ ఎనర్జీ)లో 100 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు గౌతం అదానీ వెల్లడించారు. క్రిసిల్ నిర్వహించిన ఓ కార్యక్రమంలో అదానీ మాట్లాడుతూ.. గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి అవసరమైన ప్రతి ఒక్క పరికరాన్ని తయారు చేసే సామర్థ్యాన్ని కూడా పెంపొందించుకొంటున్నట్లు తెలిపారు. ఇప్పటికే తమ సంస్థ భారీఎత్తున సౌర, పవన విద్యుత్తు తయారీ ప్రాజెక్టులను ఏర్పాటు చేసిందన్నారు. తాజాగా హైడ్రోజన్ నుంచి ఇంధనం ఉత్పత్తి చేసే ఎలక్ట్రోలైజర్స్, గాలి మరలకు సంబంధించిన టర్బైన్లు, సోలార్ ప్యానల్స్ తయారీపై దృష్టి సారించామన్నారు. పర్యావరణహిత ఇంధనంలోకి మార్పు, డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగాల్లో రూ.82లక్షల కోట్ల వ్యాపార అవకాశాలున్నాయని అదానీ అంచనా వేశారు. ఇప్పటికే తాము కచ్‌లోని ఖావుడాలో ఒక్క చోటే 30 గిగావాట్ల విద్యుత్తు తయారు చేస్తున్నట్లు తెలిపారు. 2030 నాటికి దీనిని 50 గిగా వాట్లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి అవసరమైన ప్రతి ఒక్క పరికరాన్ని తయారు చేసే సామర్థ్యాన్ని కూడా పెంపొందించుకొంటున్నట్లు తెలిపారు. ఇప్పటికే తమ సంస్థ భారీఎత్తున సౌర, పవన విద్యుత్తు తయారీ ప్రాజెక్టులను ఏర్పాటు చేసిందన్నారు.

